




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక








సంపుటి: 5 సంచిక: 200, పేజీలు - 08

శుక్రవారం, జనవరి 2, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


## మరో 15 రోజుల్లో వందేభారత్ స్లీపర్ రైలు

**- కోల్‌కతా-గువాహటి మధ్య తొలి సర్వీసు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రైలు ప్రయాణీకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న సెమీ-హైస్పీడ్ వందేభారత్ స్లీపర్ రైళ్లు త్వరలోనే పట్టాలపై పరుగులు తీయనున్నాయి. ఇప్పటికే ఈ రైలు ట్రయల్ రన్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలోనే తొలి వందేభారత్ స్లీపర్ ప్రయాణించే మార్గంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ కొత్త ఏడాది ప్రారంభం రోజున కీలక ప్రకటన చేశారు. కోల్‌కతా- గువాహటిల మధ్య ఇది అందుబాటులోకి రానుందని ఆయన పేర్కొన్నారు. ఈ రైలును ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. పశ్చిమ్ బెంగాల్, అసోం మధ్య నడిచే వందేభారత్ స్లీపర్ ప్రయాణ ఛార్జీలు విమాన టికెట్ ధరల కంటే తక్కువే ఉంటాయని అన్ని అన్నారు.

2లో..

## గ్రేటర్ హైదరాబాద్ మ్యాప్‌లో


# పెను మార్పులు

### జిల్లాల హద్దులు మార్చేందుకు రేవంత్ సర్కారు మాస్టర్ ప్లాన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజధాని భాగ్యనగరం మరో చారిత్రాత్మక మార్పునకు సిద్ధమవుతోంది. కేవలం భౌగోళికంగానే కాకుండా పాలనాపరంగా కూడా హైదరాబాద్ ముఖ చిత్రాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్లు, జిల్లాల సరిహద్దులు వేర్వేరుగా ఉండటం వల్ల తలెత్తుతున్న పాలనాపరమైన చిక్కులకు ముగింపు పలకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర?యించారు. ఈ మేరకు జిల్లాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది.

**కమిషనరేట్లే జిల్లాలకు ప్రాతిపదిక**

ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోలీస్ కమిషనరేట్ల హద్దులు ఒకలా, రెవెన్యూ జిల్లాల హద్దులు మరోలా ఉన్నాయి. దీని వల్ల శాంతిభద్రతల పరిరక్షణలోనూ, రెవెన్యూ సేవల్లోనూ సమన్వయ లోపం ఏర్పడుతోంది. దీనిని అధిగమించడానికి కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్




కమిషనరేట్‌తోపాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిని ప్రాతిపదికగా తీసుకొని జిల్లాల సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు

2లో..

## న్యూ ఇయర్ కిక్కు

### తెలంగాణలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డును క్రియేట్ చేశారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్‌లో భాగంగా మందుబాబులు చివరి మూడు రోజుల్లో ఏకంగా దాదాపు రూ. 1,000 కోట్ల విలువైన మద్యం తాగేశారు. దీంతో అబ్కారీ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. అయితే ఈసారి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ మద్యం అమ్మకాలు గత రికార్డులను బద్దలు కొట్టాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి 2024 డిసెంబర్ 30, 31 తేదీల్లో మద్యం అమ్మకాలు రూ. 684 కోట్లు ఉండగా, 2025లో అదే సమయంలో మద్యం అమ్మకాలు రూ. 750 కోట్ల వరకు జరిగాయి. మొత్తంగా డిసెంబర్ 29, 30, 31 తేదీలో రాష్ట్రంలో మద్యం అమ్మకాలు రూ. 1,000 కోట్ల వరకు ఉన్నాయని తెలుస్తోంది. గత ఆరు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,350 కోట్ల విలువైన మద్యం అమ్ముడైందని ఎక్సైజ్ శాఖ వర్గాలు తెలిపారు. 2025లో చివరి మూడు రోజుల కాలంలో 8.30 లక్షల కేసుల మద్యం, 7.78 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. ఇది నూతన సంవత్సరం సెలబ్రేషన్స్ వేళ మద్యానికి ఉన్న డిమాండ్‌ను ఈ అమ్మకాలు ప్రతిబింబిస్తున్నాయి.

2లో..



## అమరావతిలో రెండోదశ ల్యాండ్

# పూలింగ్‌కు సిద్ధమైన ప్రభుత్వం

**- జనవరి 3న నోటిఫికేషన్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి రాజధాని విస్తరణలో భాగంగా రెండోదశ పూలింగు నోటిఫికేషన్ జనవరి 3న విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించింది. 2014-19 మధ్య ఎన్డీఏ పాలనలో రాజధాని ప్రక్రియ జనవరిలోనే మొదలైందని, అందుకే సెంటిమెంట్‌గా ఈ దఫా కూడా జనవరిలోనే ల్యాండ్ పూలింగ్ ప్రారంభించాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా అమరావతి, గుంటూరు జిల్లా తుళ్లూరు పరిధిలో ఏడు గ్రామాల నుంచి భూసమీకరణ ప్రక్రియ మెదలు కానుంది.

**ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన క్యాబినెట్**

2025 నవంబరు 27న జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో ఏడు గ్రామాల్లో భూ సమీకరణ అధికారాన్ని సిఆర్డీఏ కమిషనర్‌కు అప్పగించారు. తాజా నోటిషికేషన్ ద్వారా 16,562.56 ఎకరాల పట్టా భూమి, 104.01 ఎకరాలు అసైండ్ భూమి మొత్తం 16,666.57 ఎకరాలు

2లో..

## మిడిల్ ఈస్ట్ దేశాల్లో కేసీఆర్, హరీష్‌లను

# రాళ్లతో కొట్టి చంపేవాళ్లు

**- జలవివాదంపై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నీటి కేటాయింపులపై కేసీఆర్ చేసిన సంతకం తెలంగాణ కొంప ముంచిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. విమర్శించారు. గురువారం ప్రజాభవన్ లో ప్రజా ప్రతినిధులకు కృషా?, గోదావరి బేసిన్ అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చాడు. దీని సీఎం హాజరై అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్, చంద్రబాబు సీఎంలు అయ్యాకా నీటి అంశాలపై చాలా ఇబ్బందులు వచ్చాయని.. కృషా? నికర జలాలకు సంబంధించి ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కేటాయింపు జరిగిందని గుర్తు చేశారు. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని, రెండు రాష్ట్రాల సీఎంల చర్చలలో 34:66 నిష్పత్తికి కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారన్నారు. తొలుత ఒక సంవత్సరానికి అని

2లో..



## కూటమి సర్కారు

# సంచలన నిర్ణయం

**- వార్డు సచివాలయాల పేరు మార్పు**




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 'వార్డు సచివాలయాల' పేరును ఇకపై 'స్వర్ణ వార్డు'లుగా మారుస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు కేవలం సేవలు అందించడమే కాకుండా ఆ సేవల్లో అత్యున్నత నాణ్యత, పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ మార్పు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యంగా చెబుతున్నారు. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర కేబినెట్ ఇప్పటికే ఆమోద ముద్ర వేయగా ప్రభుత్వం అధికారికంగా గెజిట్‌ను కూడా విడుదల చేసింది. పురపాలక పట్టణాభివఅద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఈ మార్పుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ప్రభుత్వ రికార్డుల నుంచి మొదలుకొని క్షేత్రస్థాయి బోర్డుల వరకు అన్ని చోట్లా 'స్వర్ణ వార్డు' అనే పేరు తక్షణమే అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో పట్టణాల్లోని సచివాలయాల బోర్డులు, అధికారిక పత్రాలు, ప్రభుత్వ రికార్డులు, ఆన్‌లైన్ పోర్టల్స్ అన్నింటిలోనూ పాత పేరు స్థానంలో కొత్త పేరు చేరనుంది. కాగా దశలవారీగా ప్రజలకు కనిపించే ప్రతి ప్రభుత్వ

2లో..

## క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి

# కానీ ప్రజల జీవితాలు మారడం లేదు

- **రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని కేటీఆర్ ఆందోళన**
- **తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా శాశ్వతమని వ్యాఖ్య**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా

2లో..



## తిరుమలలో మూడ్రోజుల్లో 1.77 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

**- జనవరి 8 వరకు కొనసాగనున్న వైకుంఠ ద్వార దర్శనాలు**



తిరుపతి (ప్రశ్న న్యూస్) కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు పరిపూర్ణ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. తొలి మూడు రోజుల్లో (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,77,337 మంది భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.

2లో..

## ఇరు దేశాల జైళ్లలో ఉన్నవారి జాబితాలను

# పంచుకున్న భారత్, పాకిస్థాన్

- **పాకిస్థాన్ జైళ్లలో 257 మంది భారతీయులు**
- **భారత జైళ్లలో 424 మంది పాకిస్థాన్ జాతీయులు**

2లో..



## వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలని ఆకాంక్ష

**- ఆర్కే ఫౌండేషన్‌ను సందర్శించిన సీపీ సజ్జనార్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నూతన సంవత్సరం సందఠరేగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఒక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడున్న 48 మంది వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను కూడా ఆయన పరామర్శించారు. కొత్త సంవత్సరం సందఠరేగా తాను కారా?నలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించినట్లు 'ఎక్స్' వేదికగా సజ్జనార్ తెలిపారు. "నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు. ఆత్మీయతను పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కారా?నాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది" అని ఆయన పేర్కొన్నారు. అక్కడే అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను

2లో..

## మరో 15 రోజుల్లో వందేభారత్ స్లీపర్ రైలు

వాస్తవానికి వందేభారత్ స్లీపర్ గతేడాది సెప్టెంబరు అక్టోబరు నాటికే రావాల్సి ఉంది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష?వ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే 15-20 రోజుల్లోనే వందేభారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానుందని చెప్పారు. జనవరి 18-19 తేదీల్లో రైలును ప్రారంభించే అవకాశం ఉందని అన్నారు. ప్రధాని మోదీకి రైలు ప్రారంభోత్సవం గురించి సమాచారం ఇచ్చామని, రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ ప్రకటిస్తానని తెలిపారు. ప్రస్తుతం కోల్‌కతా- గువహటి మధ్య విమాన ప్రయాణానికి రూ.6- 8 వేలు ఖర్చవుతోందని మంత్రి చెప్పారు. అదే వందేభారత్ స్లీపర్‌లో టిక్కెట్ ధరలు థర్డ్ ఏసీ (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, సెకెండ్ ఏసీ రూ.3 వేలు, ఫస్ట్ ఏసీ సుమారు రూ.3,600 ఉండొచ్చని మంత్రి తెలిపారు.మధ్యతరగతిని ద ృష్టిలో ఉంచుకుని టికెట్ ధరలు నిర?యించినట్లు ఆయన వివరించారు. కాగా, ఇటీవల ట్రయల్ రన్‌లో వందేభారత్ స్లీపర్ గరిష' వేగం గంటకు 180 కి.మీ. అందుకుంది.. రాజస్థాన్‌లోని కోటా నుంచి మధ్యప్రదేశ్‌లోని నాగ్దా మధ్య రైల్వే భద్రత కమిషనర్ సమక్షంలో తుది పరీక్షలను నిర్వహించారు. ఈ సమయంలో రైలు గంటకు 185 కి.మీ. వేగం అందుకోగా మూడు గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఉంచి ఏమాత్రం తొణకలేదు. ఈ వీడియోను రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అయ్యింది. అత్యాధునిక సౌకర్యాలున్న ఈ రైల్లో మొత్తం 16 భోగీలు ఉంటాయి. స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, టాయిలెట్లు, అగ్ని ప్రమాదాలను గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ కెమెరా నిఘా వంటివి ఉంటాయి. కాగా, ప్రస్తుతం ప్రధాన నగరాల మధ్య నడుస్తోన్న సెమీ-హైస్పీడ్ రైళ్లు వందేభారత్ ఛైర్‌కార్‌లో నడుస్తున్నాయి. మోదీ కలల రైళ్లుగా చెప్పుకునే వీటిని తొలిసారిగా 2022లో రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

## ఇప్పటికే క్షేత్రస్థాయి వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు.

### హైదరాబాద్ జిల్లా: కొత్త రూపు

ప్రస్తుతం ఉన్న హైదరాబాద్ జిల్లా పరిధిలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. నగరం మధ్యలో ఉన్న 16 మండలాల్లో కొన్నింటిని ఇతర జిల్లాల్లోకి మార్చడం ద్వారా పాలనను సులభతరం చేయనున్నారు.

### మల్కాజిగిరిలోకి కీలక మండలాలు:

సికింద్రాబాద్ పరిధిలోకి తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి చేర్చనున్నారు.
బేగంపేట మార్పుబీ అమీర్‌పేట మండలంలోని కీలకమైన బేగంపేట ప్రాంతం కూడా మల్కాజిగిరిలోకి మార్చాలని చూస్తున్నారు.

### దక్షిణ హైదరాబాద్ విస్తరణ:

హైదరాబాద్‌జిల్లా సరిహద్దులు శంషాబాద్, రాజేంద్రనగర్ వైపు విస్తరించనున్నాయి. అయితే సదరు మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో అంత వరకు మాత్రమే హైదరాబాద్ జిల్లాలోకి వస్తుంది.

### మేడ్చల్- మల్కాజిగిరి విస్తరణ

- మల్కాజిగిరి జిల్లా ఇప్పుడు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధి ఎంత వరకు ఉందో అంత వరకు విస్తరిస్తారు.
- రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్ నగర్ మండలాలు ఇకపై మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల్లో కలవనున్నాయి.
- అంటే ఈ లెక్క ప్రకారం ఎల్బీ నగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోకి రానున్నాయి.

### రెండుగా రంగారెడ్డి జిల్లా

పరిపాలన సౌలభ్యం కోసం రంగారెడ్డి జిల్లాను రెండుగా విభజించనున్నారు. ఐటీ హబ్‌లు, భారీ పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలతో ఉన్న ప్రాంతాలను ఒక జిల్లాగా, గ్రామీణ ప్రాంతాలను మరో జిల్లాగా మార్చనున్నారు. సైబరాబాద్‌పోలీస్ కమిషనరేట్ పరిధి మొత్తాన్ని కలిపి రంగారెడ్డి అర్బన్ జిల్లాగా మార్చనున్నారు. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రంగారెడ్డి రూరల్ జిల్లాగా మారుస్తారు. ఇందులో షాద్‌నగర్, శంషాబాద్ రూరల్, చేవెళ్ల, ఆమనగల్లు, మహేశ్వరం వంటి మండలాలు ఉంటాయి. ఈ భారీ మార్పులకు సంబంధించిన డ్రాఫ్ట్ త్వరలోనే విడుదల కానుంది. 2027లో జనాభా లెక్కల కంటే ముందే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సెన్సస్‌జరగనుంది. జనవరి లోపు పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## న్యూ ఇయర్ కిక్కు

ఇక, 2024 డిసెంబర్ 31న రూ. 282 కోట్లు, డిసెంబర్ 30న రూ. 402 కోట్లు, డిసెంబర్ 29న రూ. 51 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. అయితే 2025 డిసెంబర్ 25వ తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు మద్యం అమ్మకాల విలువ రూ. 1,350 కోట్లకు చేరింది. డిసెంబర్ 29వ తేదీ రూ.280 కోట్ల విలువైన మద్యం, డిసెంబర్ 30వ తేదీన రూ. 380 కోట్లు,డిసెంబర్ 31వ తేదీన రూ. 315 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ సారి మందుబాబులు గతంలో న్యూ సెలబ్రేషన్స్ వేళ ఉన్న మద్యం అమ్మకాల రికార్డులన్నింటిని బ్రేక్ చేసేశారు. అలాగే 2025 డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. దాదాపు రూ. 5,100 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ నెల ప్రారంభంలో సర్పంచ్ ఎన్నికలు చివరలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో ఈ స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగినట్టుగా తెలుస్తోంది. అయితే 2023 డిసెంబర్ నెలలో రూ. 4,297 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా 2024లో మాత్రం రూ. 3,800 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయి. 2025లో మాత్రం కిందటి ఏడాది అమ్మకాల కంటే రూ. 1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి.

## అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధమైన ప్రభుత్వం

సమీకరించనున్నారు. దీంతోపాటు ప్రభుత్వ భూమి 3828.56 ఎకరాలు తీసుకోనున్నారు. దీనికి సంబంధించి కాంపిటెంట్ అథారిటీకి అవసరమైన అధికారులను ఎంపిక చేసింది. కార్యాలయాలూ తీసుకుంది. మొదట్లో డిసెంబర్‌లోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర?యించినా వేర్వేరు కారణాలతో ఆలస్యమైంది. తుళ్లూరు మండలంలోని పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రాపురం, అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి లేమల్లెలో భూసమీకరణకు సంబంధించిన వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించి నివేదికలు తయారుచేసి ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపించారు. రాజధాని ప్రాంతంలో కొన్ని గ్రామాల్లో రైతులు ఇప్పటికే భూములు ఇస్తామని చెప్పి వారి భూముల పట్టాలను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు అందజేశారు.

## క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదు

- రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని కేటీఆర్ ఆందోళన- తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా శాశ్వతమని వ్యాఖ్య తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివ ృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివ ృద్ధి ముఖ్యమని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### మిడిల్ ఈస్ట్ దేశాల్లో కేసీఆర్, హరీష్‌లను

## రాళ్లతో కొట్టి చంపేవాళ్లు

చెప్పి ఆ తర్వాత వరుసగా పొడిగిస్తూ 2020లో ట్రిబ్యునల్ ఫైనల్ చేసేంత వరకూ ఇదే ఫార్ములా ఉంటుందని కేసీఆర్ సంతకం చేశారని వివరించారు. దీంతో శాశ్వతంగా తెలంగాణకు నష్టం వాటిల్లిందని రేవంత్ మండిపడ్డారు. 2004లో ఏర్పడిన ట్రిబ్యునల్ విచారణకు సంబంధించి 2026 వచ్చినా తీర్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒప్పందంతో ఏపీకి మంచి అవకాశంగా కలిసొచ్చినట్లయిందని.. దీంతో ఈ నీటిపై ఆధారపడి ప్రాజెక్టులు కట్టుకుంటూ ఉన్నారని వెల్లడించారు. ఇ పరివాహక ప్రాంతం ఎంత ఉంటుందో అంత మేరకు నీట వాటా దక్కాలన్నది అంతర్జాతీయ సూత్రం అని చెప్పారు. దీని ఆధారంగా తెలంగాణకు 555 టీఎంసీలు కావాలని చెప్పామన్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకుని పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించాల్సింది పోయి.. శ్రీశైలం నుంచి తీసుకునేందుకు డిజైన్ మార్చారన్నారు. దాని వల్ల తీవ్ర నష్టం జరిగిందని..ఎత్తిపోతల నిర్మిస్తేనే కమిషన్లు వస్తాయని కేసీఆర్ ఆ నిర?యం తీసుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలల్లో ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని వరుస ఓటములతో ఆ పార్టీ మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారని చెప్పారు. ఈ కారణంగా మళ్లీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో జలవివాదాలు స ృష్టించి పార్టీని కాపాడుకోవాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు స ృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావించే సంకుచిత స్వభావం ప్రతిపక్షాల్లో కనిపిస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ, క ృష్ణా?-గోదావరి జలాల విషయంలో తెలంగాణకు దక్కాల్సిన వాటాను సాధించేందుకు తాము ప్రయత్నిస్తుంటే, దానిపై విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వారి రాజకీయ దిగజారుడుతనానికి అద్దం పడుతున్నాయని దుయ్యబట్టారు. 2014 నుంచి సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరిగిన ఒప్పందాలు, కేటాయింపులపై లోతైన విశ్లేషణ చేశారు. గత పదేళ్లలో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. “మేము ప్రజల పక్షాన పోరాడుతుంటే, ప్రతిపక్షాలు మాత్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయి. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు” అని ఆయన స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇందులో ఎటువంటి జాప్యం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అబద్ధాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని, విమర్శించే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని ప్రతిపక్ష నేతలను హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి తప్ప, రాష్ట్ర పురోగతిని అడ్డుకునేలా ఉండకూడదని ఆయన సూచించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని అంశాలపై చర్చిద్దామని చెప్పానన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే ఉద్దేశం లేదన్నారు. అయినప్పటికీ తాము అన్ని డాక్యుమెంట్లు అసెంబ్లీలో పెడతామని ప్రకటించారు.

## కూటమి సర్కారు సంచలన నిర్ణయం

లావాదేవీలోనూ ఈ మార్పును అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇది కేవలం నామమాత్రపు పేరు మార్పు మాత్రమే కాదని పనితీరులో జవాబుదారీతనాన్ని పెంచే ప్రక్రియ అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇక 'స్వర్ణం' (బంగారం) అనేది విలువకు, విశ్వసనీయతకు, నాణ్యతకు చిహ్నంగా భావిస్తున్నారు.ఇక పట్టణ ప్రజలకు అందించే సేవలలో ఎక్కడా జాప్యం లేకుండా, అవినీతికి తావులేకుండా అత్యంత వేగంగా పారదర్శకమైన పాలనను అందించడమే ఈ పేరు వెనుక ఉన్న అసలు ఉద్దేశంగా వెల్లడిస్తున్నారు. ప్రజా సమస్యలకు తక్షణమే స్పందించి పరిష్కారాలు చూపేలా, ప్రజలకు మరింత చేరువైన పరిపాలనను అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా వర్ణిస్తున్నారు. ఈ సంస్కరణ ద్వారా సామాన్య ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. అన్ని రకాల ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించడమే కాకుండా, ఫిర్యాదుల పట్ల అధికారులు మరింత త్వరితగతిన స్పందించేలా వ్యవస్థను మెరుగుపరుస్తున్నారు. దీంతో ఈ విషయం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది.

## తిరుమలలో మూడ్రోజుల్లో 1.77 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

ఈ దర్శనాలు జనవరి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రారంభమైన ఈ దర్శనాల్లో, మొదటి మూడు రోజులు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే అనుమతించారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల వద్ద టోకెన్లను స్కాన్ చేసి భక్తులను దర్శన క్యూలైన్లలోకి పంపించారు. గురువారం నాడు సాయంత్రం 5 గంటల సమయానికి 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత, టోకెన్లు లేని సాధారణ భక్తులను (సర్వదర్శనం) వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. వీరిని అక్టోపస్ భవనం వద్ద నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి పంపిస్తారు. టీటీడీ చేసిన ఏర్పాట్లతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా దర్శనం చేసుకుంటున్నారు.

## ఇరు దేశాల జైళ్లలో ఉన్నవారి జాబితాలను పంచుకున్న భారత్, పాకిస్థాన్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్, పాకిస్థాన్ దేశాలు తమ ఆధీనంలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల జాబితాలను పరస్పరం మార్చుకున్నాయి. 2008లో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం మేరకు దౌత్య మార్గాల ద్వారా ఈ వివరాలను పంచుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం జనవరి 1, జులై 1 తేదీల్లో ఇరు దేశాలు ఖైదీల జాబితాలను మార్పిడి చేసుకుంటాయి. తాజా జాబితాల ప్రకారం, పాకిస్థాన్ చెరలో 257 మంది భారతీయులు, భారతీయులుగా పరిగణించబడుతున్న వారు ఉన్నారు. వారిలో 58 మంది పౌర ఖైదీలు కాగా, 199 మంది మత్స్యకారులు ఉన్నారు. అదే విధంగా భారత దేశం ఆధీనంలో 424 మంది పాకిస్థాన్ జాతీయులు లేదా పాకిస్థాన్ జాతీయులుగా పరిగణించబడుతున్న వారు ఉన్నారు. వీరిలో 391 మంది పౌర ఖైదీలు, 33 మంది మత్స్యకారులు ఉన్నారు. అంతేకాకుండా, భారత్, పాకిస్థాన్ దేశాలు తమ అణు స్థావరాల జాబితాను కూడా పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఇరు దేశాలు ఈ మేరకు వివరాలను మార్పిడి చేసుకున్నాయి. దౌత్య మార్గాల ద్వారా రెండు దేశాలు ఒకేసారి ఈ ప్రక్రియను పూర్తి చేశాయి. అణు స్థావరాల సమాచారం విషయానికి వస్తే, భారత్, పాకిస్థాన్ దేశాలు 1988 డిసెంబర్ 31న ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం 1991 జనవరి 27న అమలులోకి వచ్చింది. 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అణు సమాచారాన్ని పంచుకుంటున్నాయి. ఈసారి జాబితాల మార్పిడి వరుసగా 35వ సారి జరిగింది.

## వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలని ఆకాంక్ష

పరామర్శించినట్లు తెలిపారు. పావలా శ్యామల కష్టకాలంలో స్పందించి ఆమెను హెల్త్ కేర్ సెంటర్‌లో చేర్పించారంటూ తిరుమలగిరి ఏసీపీ రమేశ్‌ను అభినందించారు. ఆర్కే ఫౌండేషన్ గురించి మాట్లాడుతూ, డాక్టర్ రామక ృష? 18 ఏళ్లుగా వేలాదిమందికి ఉచిత వైద్యం, ఆశ్రయం కల్పిస్తున్నారని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చివరగా ఆయన ఓ విజ్ఞప్తి చేశారు. “వ ృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వ ృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందం, మోక్షం వెతుక్కుందాం” అని పేర్కొన్నారు.

## బీజేపీలోకి దువ్వాడ...

**శ్రీకాకుళం,** దువ్వాడ శ్రీనివాస్ బీజేపీలో చేరుతారా? ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. త్వరలో ఆయనపై శాశ్వత బహిష్కరణ జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలుగా ఉన్న ధర్మాన బ్రదర్స్ పై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు దువ్వాడ. గతంలో కుటుంబ వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో పార్టీ ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ హస్తం ఉందన్నది దువ్వాడ అనుమానం. ఇప్పుడు ఆ బాధతోనే ధర్మాన బ్రదర్స్ పై నిప్పులు చెరుగుతున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ వేటు వేయాలని డిమాండ్ అధినేత పై పెరుగుతోంది. అదే జరిగితే దువ్వాడ ప్రయాణం ఎటు అనేది ఒక చర్చ.దువ్వాడ శ్రీనివాస్ తనపై సస్పెన్షన్ వేటుపడినా.. జగన్మోహన్ రెడ్డి విషయంలో గౌరవభావంతోనే ఉన్నారు. ఇప్పటికీ ఆయన విషయంలో గౌరవాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. కానీ శాశ్వత బహిష్కరణ చేస్తే మాత్రం దువ్వాడ శ్రీనివాస్ మరింత స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఉంది. అయితే ఇండిపెండెంట్ గా నిలిచి ధర్మాన కుటుంబాన్ని ఎదుర్కొంటానని చెబుతున్న ఏదో ఒక రాజకీయ పార్టీ ఇప్పుడు ఆయనకు అవసరం. అలాగని టిడిపి తో పాటు జనసేనలో చేరలేరు. ఒకవేళ దువ్వాడ శ్రీనివాస్ చేరుతానన్న అక్కడ చేర్చుకునే పొజిషన్ లేదు. అయితే ఇప్పుడు ఆయనకు కనిపిస్తోంది బిజెపి మాత్రమే. అయితే ఆ పార్టీలో చేరడం కూడా అంత సులువు కాదు. ఎందుకంటే కింజరాపు ఫ్యామిలీ అనుమతి లేనిదే బిజెపిలో కూడా ఎంట్రీ కష్టమే.అయితే జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలంటే దువ్వాడ శ్రీనివాస్ లాంటి నేతను బిజెపిలో చేర్పించాలి. కానీ ఆయన ధర్మాన ఫ్యామిలీతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాల్సి ఉంటుంది. అయితే దువ్వాడ శ్రీనివాస్ జగన్మోహన్ రెడ్డి పట్ల విపరీతమైన అభిమానంతో ఉంటున్నారు. పోనీ తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది అంటే అది కనిపించడం లేదు. ఎందుకంటే జిల్లాలో దువ్వాడ కంటే ధర్మాన ఫ్యామిలీకి బ్యాక్ గ్రౌండ్ ఎక్కువ. పార్టీకి వారు కీలకం కూడా. పైగా దువ్వాడ శ్రీనివాస్ పై వివాదాస్పద ముద్ర ఉంది. వదులుకుంటే దువ్వాడ శ్రీనివాస్ ను వదులుకుంటారు కానీ.. ధర్మాన బ్రదర్స్ ను వదులుకునే ఛాన్స్ లేదు. అయితే బిజెపిలో చేరిక కూడా దువ్వాడకు అంత ఈజీ కాదు.. కానీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టిడిపి తో పాటు జనసేనలో చేరను కానీ.. బిజెపి విషయంలో మాత్రం అలా మాట్లాడడం లేదు. సో ఆయనకు బిజెపి ఆప్షన్ గా ఉంది. కానీ ఆ పార్టీ చేర్పించుకుంటుందా? లేదా అన్నది అనుమానం.

## కొత్త ఏడాది కొత్త వ్యూహాలు

**విజయవాడ,** వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కన్నూమిన్నూ కానరాలేదు. కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఎవరి సలహాయో తెలియదు కాని సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ప్రధానమైన కులాలను తమ వైపునకు తిప్పుకోవాలని జగన్ ప్రయత్నించారు. అందుకే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నామస్మరణలు చేస్తూ మిగిలిన సామాజికవర్గాలను మర్చిపోయారన్నది వైసీపీ నేతలే చేస్తున్న విమర్శ. అందుకే రాష్టరంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు పార్టీకి దూరమయ్యాయని, ఫలితంగానే పదకొండు సీట్లకు పరిమితమయ్యాయని వారు బాహాటంగా చెబుతున్నారు. లబ్దిదారుల ఎంపికతో పాటు నగదు బదిలీకి కూడా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే జగన్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో విఫలమయిందంటున్నారు?వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కుల రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నించేసింది. అన్ని కులాలను దగ్గరకు తీసుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన సామాజికవర్గాలకు దూరమయింది. ఎన్నికల్లో అన్ని రకాలుగా పార్టీకి ఉపయోగపడిన వారిని మాత్రం పక్కన పెట్టింది. మరొక వైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నినాదంచేస్తూనే సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తున్నట్లు కనిపించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అణగారిన వర్గాల్లో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. కానీ అసలైన నిర్ణయాధికారం, ఆర్థిక లావాదేవీలు, పార్టీ యంత్రాంగంపై పట్టు మాత్రం రెడ్డి సామాజికవర్గం చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో వారు కూడా ఎన్నికల నాటికి దూరమయ్యారుఅటు కాకుండా ఇటు కాకుండా అయినట్లయింది వైసీపీ పరిస్థితి. అందుకే ఎక్కువ మంది వైసీపీ నేతలు ఇప్పుడు వాస్తవంలోకి జగన్ వస్తేనే పార్టీని ప్రజలు ఆదరిస్తారంటున్నారు. బీసీ నినాదం ఎంతగా ఎత్తుకున్నా మొన్నటి ఎన్నికల్లో ఫలితం లేకుండా పోయిందని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. లేకుంటే అదే రకమైన వ్యూహాలతో వెళితే ఈసారి కూడా భంగపాటు తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఒకవైపు క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతూ మరొకవైపు అన్ని సామాజికవర్గాలను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయడంతో పాటు రాజకీ యాలను వ్యాపారంగా మార్చవద్దని కూడా చాలా మంది జగన్ కు సూచిస్తున్నారు. అలా అయి తేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని, లేకుంటే ఉండదన్న హెచ్చరికలు బలంగా వినిపిస్తున్నాయి.

## రేణుకా కథ చాలా ఉంది

**విశాఖపట్టణం,** అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు ఇటీవల ఓ గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని రేణుక కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో రేణుక ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైలులో ఉంది. అయితే రేణుకకు సంబంధించి అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రేణుక సాఫ్ట్‌వేర్ జాబ్ చేసినట్లు చెప్తున్నా.. ఆమె వ్యవహార శైలి నేపథ్యంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అటు ఊరిజనం కూడా రేణుక బీటెక్ ఎక్కడ చదివిందో తెలియదని చెప్తున్నారు.అనకాపల్లి జిల్లాలో పోలీసులకు చిక్కిన గంజాయి స్మగ్లర్ రేణుక విషయంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రేణుక.. చిన్న వయసులోనే పక్కదారి పట్టినట్లు తెలిసింది. చిన్నప్పుడే నేరాలకు అలవాటు పడి.. గంజాయి స్మగ్లర్‌గా మారినట్లు తెలిసింది. సంతకవిటి మండలానికి చెందిన రేణుక 17 ఏళ్ల వయసులోనే చోరీలకు పాల్పడినట్లు ఆమె ఊరిజనం చెప్తున్నారు. అది బయటపెట్టారనే కోపంతో ఓ హత్య కూడా చేసినట్లు వెల్లడించారు. చిన్న వయసులో ఉన్నప్పుడు.. గ్రామంలోని ఓ ఇంట్లోకి చొరబడి బంగారం కాజేసిందట. బంగారు నగలను ఇంట్లో పెట్టి పొలానికి వెళ్లిన ఓ మహిళ ఇంట్లోకి దొంగగా ప్రవేశించిన రేణుక.. ఆ నగలను కాజేసినట్లు ఊరిజనం చెప్తున్నారు.రేణుక ఇంట్లోకి వెళ్లిన విషయాన్ని గమనించిన ఎదురింటావిడ.. చోరీ జరిగిన ఇంటి మహిళకు ఈ సంగతి తెలియజేసింది. దీంతో ఎదురింటావిడ మీద కోపం పెంచుకున్న రేణుక.. ఆమెకు ఉన్న ఒక్కగానొక్క కొడుకును గొంతు నులిమి చంపేసి.. మేడపై పడేసినట్లు గ్రామస్థులు చెప్తున్నారు. ఈ విషయంపై బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు.

ఈ కేసులో తాత్కాలికంగా ఊరట లభించటంతో.. రాజమండ్రిలో ఉంటున్న సోదరుడి ఇంటికి వలస వెళ్లినట్లు వివరించారు.అనంతరం రాజమండ్రి నుంచి బెంగళూరుకు రేణుక మకాం మార్చింది. బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు ఊరిజనానికి చెప్తూ వచ్చింది. అయితే బీటెక్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నానని చెప్పే రేణుక.. బీటెక్ ఎక్కడ చదివిందో తమకు తెలియదని ఊరిజనం చెప్తూ ఉండటం గమనార్హం. ఊర్లో ఉన్న తల్లిదండ్రులను చూసేందుకు కూడా గత పదేళ్ల నుంచి రాలేదని చెప్తున్నారు. ఓసారి సాలూరులో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కినట్లు సమాచారం ఉందని చెప్తున్నారు.మరోవైపు ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి.. ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించే ముఠాలో రేణుక కొన్ని రోజులు పనిచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత మరికొందరితో గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని.. గంజాయిని ఏజెన్సీ ప్రాంతాల నుంచి చెన్నైకు చేర్చేవారని.. అక్కడి నుంచి సముద్ర మార్గంలో శ్రీలంక స్మగ్లర్లకు అమ్మేవారని తెలిసింది. మరోవైపు బీటెక్ చదివి ఐటీ జాబ్ చేశానని.. ఆ తర్వాత జాబ్ వదిలేసి గంజాయి దందాలోకి వచ్చినట్లు పోలీసుల వద్ద రేణుక చెప్పినట్లు సమాచారం. అయితే ఆమె వ్యవహార శైలిపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీపై కాంగ్రెస్ ఫోకస్

**విజయవాడ** ఏపీపై కాంగ్రెస్ హై కమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల నాటికి బలంగా ఉనికి చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఏపీ అసెంబ్లీతో పాటే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ఆ సమయానికి పార్టీ బలం పుంజుకునేలా చేయాలన్నది అధినాయకత్వం ఆలోచన. ముఖ్యంగా ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ చూస్తున్నారు. ఆమె నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి మార్పులు చేర్పులు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా షర్మిలను తొలగించి కొత్త నాయకత్వాన్ని తెరపైకి తెస్తారని తెలుస్తోంది. ప్రముఖంగా ఓ కాపు నేత పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వానికి ఏపీ నుంచి అధిక మద్దతు ఉంది. ఇక్కడ ప్రభావం చూపిస్తే ఎన్డీఏ కు ధీటుగా కాంగ్రెస్ పార్టీని నిలపవచ్చన్నది అధినాయకత్వం ఆలోచన.2024 ఎన్నికలకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. కానీ ఆమె వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళ్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. పైగా ఏపీలో ఎన్డీఏ కూటమి ఉంది. దానికి ధీటుగా వెళ్లాల్సిన షర్మిల జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీని జగన్ దెబ్బతీసి ఉన్నందున కాంగ్రెస్ హై కమాండ్ కూడా షర్మిలను ప్రోత్సహించింది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డిని షర్మిల టార్గెట్ చేయడం కాంగ్రెస్ హై కమాండ్ కు నచ్చలేదు. అందుకే ఆమె స్థానంలో కొత్త నేతను రంగంలోకి దించనున్నట్లు సమాచారం. అది కూడా భవిష్యత్తు ఆలోచనతోనే ఆ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. షర్మిల ఉంటే జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైపు చూడరు. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్ పార్టీ వైపు చూసేలా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకి అధినాయకులుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అందుకే జాతీయస్థాయిలో బలోపేతం చేయాలంటే ఈ ముగ్గురు నేతలు తలో రాష్ట్రాల పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవాలి. అందులో భాగంగానే ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ తీసుకున్నట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి వివిధ కారణాలతో బయటకు వెళ్లిపోయిన వారికి నేరుగా ఆమె ఫోన్లు చేస్తున్నారు. అయితే బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన యువనాయకత్వానికి రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వంగవీటి మోహన్ రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణకు బాధ్యతలు కట్టబెడితే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ మాజీ ఎంపీ మధ్యవర్తిత్వంతో వంగవీటి రాధాకృష్ణతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది.

## అమరావతిపై జాతీయ మీడియా స్టోరీలు

**విజయవాడ,** 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది.దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళు న్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి.రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు.పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

## నకిలీ లిక్కర్ స్కాంలో
# అడ్డంగా బుక్కైన జోగిరమేష్

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు సృష్టించిన నకిలీ మద్యం దందాలో మాజీ మంత్రి జోగి రమేష్ పాత్రపై ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టులో కీలక ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అద్దేపల్లి జనార్దన్ రావు, జోగి రమేష్ మధ్య 2006 నుంచే సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సిట్ స్పష్టం చేసింది. గతంలో వీరిద్దరూ కలిసి స్వర్ణ బార్ ప్రస్తుతం చెర్రీ బార్ నిర్వహణలో భాగస్వాములుగా ఉండటమే కాకుండా, 17లో ఇబ్రహీంపట్నం బార్ సిండికేట్‌లోనూ కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ దీర్ఘకాలిక పరిచయమే అక్రమ మద్యం తయారీకి పునాదిగా మారిందని అధికారులు పేర్కొన్నారు. కేవలం ఆర్థిక లాభం కోసమే కాకుండా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తెచ్చేందుకు జోగి రమేష్ ఈ దందాను ప్రోత్సహించారని సిట్ తన నివేదికలో ఆరోపించింది. ఏప్రిల్ 2024 తర్వాత ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కేంద్రాలుగా నకిలీ మద్యం ఉత్పత్తిని ముమ్మరం చేయాలని రమేష్ ఒత్తిడి చేసినట్లు నిందితుల వాంగ్మూలం ద్వారా బయటపడింది. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందనే ముద్రను ప్రభుత్వానికి అంటగట్టాలనే రాజకీయ కుట్ర ఇందులో దాగి ఉందని సిట్ ఛార్జిషీట్‌లో వివరించింది. ఈ అక్రమ వ్యాపారం సాఫీగా సాగేందుకు భారీగా నగదు చేతులు మారినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. నిందితులు జనార్దన్ రావు, జగన్మోహన్ రావు ప్రతి రెండు మూడు నెలలకొకసారి రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు జోగి రమేష్‌కు, ఆయన సోదరుడు జోగి రాముకు అందజేసేవారని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ నగదును నేరుగా జోగి రమేష్‌కే హ్యాండోవర్ చేసినట్లు దర్యాప్తు సంస్థ గుర్తించింది. మొత్తం 10 పేజీల ఈ ఛార్జిషీట్‌లో నిందితుల మధ్య జరిగిన కాల్ డేటా , ఆర్థిక లావాదేవీల రికార్డులను ప్రధాన ఆధారాలుగా చేర్చారు. ఈ నకిలీ మద్యం తయారీకి అవసరమైన ముడి పదార్థాలను గోవా, బెంగళూరు ,హైదరాబాద్ వంటి నగరాల నుండి సేకరించినట్లు సిట్ వెల్లడించింది. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ లేబుళ్లు, హాల్‌మార్క్ సీల్స్ తయారు చేసి సాధారణ మద్యం దుకాణాల ద్వారా విక్రయించేలా వ్యవస్థను రూపొందించారు. జోగి రమేష్ రాజకీయ అండదండలతోనే నిందితులు ఇన్ని రాష్ట్రాల వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించగలిగారని, ప్రస్తుతం జోగి రమేష్ ఈ కేసులో 18వ
ందితుడిగా (ఎ18) ఉన్నారని అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు.

## నదిలో విషపదార్థాలు, రసాయనాలు

**నల్గొండ,** తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో సాగు,వేలాది గ్రామాలకు తాగునీటిని కృష్ణా నది అందిస్తోంది.అంటే ఏకంగా రెండు రాష్ట్రాల ప్రజలకు జీవనాధారం కృష్ణానది. అలాంటి కృష్ణమ్మ జలాలు రోజురోజుకూ కాలుష్యనీరుగా మారుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని యథేచ్ఛ గా వదిలేయడం, రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పారిశ్రామిక వ్యర్థాలు రసాయనాలు కలపడంతో కృష్ణా జలాలను నేరుగా తాగడానికి సందేహ పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది రోజులుగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో 7 మండలాలు,113 గ్రామాలకు తాగునీరు నిలిచిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.తక్షణమే కృష్ణా నదీ పరిరక్షణ, ప్రక్షాళన, కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానికులు ఆందోళన చేస్తున్నారు.

దీనిని గమనించిన మట్టపల్లి ప్రజలు,దేవాలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్తలకు విషయం చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు సోషల్ మీడియా వైరల్ కావడంతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలుషిత నీటి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హుటాహుటిన ఇరిగేషన్ శాఖ కోదాడ డివిజన్ ఎస్ఈ నాగభూషన్ కృష్ణ మట్టపల్లిలోని నదిని,నదిలోని నీటిని అధికారులతో పరిశీలించి నీటి శాంపిల్స్ సేకరించారు.అదే విధంగా నదిలో కలుషితమైన రసాయనాలను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారునదిలోని నీటిని ఇతర అవసరాలకు వాడుతున్నామని, ప్రస్తుతం మంచి నీటి కోసం బోరు నీటినే వాడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో బోరు నీరు కూడా కలుషితమయ్యేలా ఉన్నదని,తద్వారా చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

చేపలు పట్టేం దుకు వెళితే నదిలో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానిక జాలర్లు చెప్పారు.కృష్ణానది కలుషితమవుతోన్న సమయంలో ఉ. జలాల పరిరక్షణ, ప్రక్షాళన కోసం తక్షణమే ఇరు రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని మట్టపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో సరైన మురుగు శుద్ధి కేంద్రాలు లేకపోవడం ఉన్నవి కూడా నిండిపోవడంతో పరిశ్రమల వ్యర్థాలను వైజాగ్ వరకు తీసుకెళ్లి సముద్రంలో కలపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇది ఖర్చుతో కూడుకొని ఉండటంతో పరిశ్రమల అధికారులు మార్గమధ్యలోనే ప్రైవేటు వ్యక్తుల ద్వారా నదీ జలాల్లో కలిపేస్తున్నారనిఽ ఫలితంగా కృష్ణానది కాలుష్య నదిగా మారుతోందని తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి సారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని పర్యావరణ ప్రేమికులతో పాటు స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీరు తాగునీరు అందిస్తున్న కృష్ణమ్మ నీటిని కలుషితం చేయడం అత్యంత విషాదకరం. సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రెండో యాదగిరిగుట్టగా పేరుపొందిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్ సార్ కఠిన చర్యలు తీసుకుని కృష్ణమ్మ నీటిని యధావిదంగా ఉండే విధంగా చూడాలని స్వామి వారి భక్తులుగా వేడుకుంటున్నాము.

# ఏలూరులో దారుణం..

**ఏలూరు,** ఏలూరులో దారుణం జరిగింది. 8 ఏళ్ల ప్రేమను పెళ్లి పీటల వరకు తీసుకెళ్లిన ఒక జంటపై, పరువు పేరిట యువతి కుటుంబ సభ్యులు చేసిన దాడి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ముసునూరు మండలం రమణక్కపేట సాక్షిగా జరిగిన ఈ అమానుష ఘటన సంచలనంగా మారింది. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన కుందుల సాయిదుర్గ, రమణక్కపేట ఉప తపాల కార్యాలయంలో పోస్టు ఉమెన్‌గా పని చేస్తోంది. విద్యావంతురాలైన ఆమె, అదే గ్రామానికి చెందిన పల్లం సాయి చంద్ అనే యువకుడిని గత 8ఏళ్లుగా ప్రేమిస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం కేవలం ఆకర్షణ మాత్రమే కాదని, 8 ఏళ్ల సుదీర్ఘ కాలం నిరూపించింది. అయితే వీరి వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో చివరకు ప్రేమను గెలిపించుకోవాలనే పట్టుదలతో గత మంగళవారం ఏలూరులోని గంగానమ్మ ఆలయంలో వివాహం చేసుకున్నారు. శాపంగా మారిన సంతోషం తమ వివాహం పట్ల ఎంతో సంతోషంగా ఉన్న ఈ జంట, ఆ మధుర స్మృతులను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడమే వారిపై దాడికి తక్షణ కారణమైందని తెలుస్తోంది. తమ మాట కాదని పెళ్లి చేసుకోవడమే కాకుండా, ఆ ఫొటోలను బహిరంగంగా ఉంచడం యువతి బంధువులకు ఆగ్రహాన్ని కలిగించింది.

పెళ్లి జరిగిన మరుసటి రోజు బుధవారం సాయి చంద్ రమణక్కపేట పోస్టాఫీసు వద్ద ఉన్న సమయంలో యువతి తల్లిదండ్రులు, బంధువులు ఒక్కసారిగా అతడిపై విరుచుకుపడ్డారు. చుట్టుపక్కల జనం చూస్తుండగానే, అతడిని ఒక స్తంభానికి కట్టేసి కర్రలు, రాళ్లతో కిరాతకంగా దాడి చేశారు. ఈ దాడి ఎంత తీవ్రంగా ఉందంటే, యువకుడు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అతని భార్యను బలవంతంగా ఒక కారులో ఎక్కించుకొని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ దారుణ కాండలో కేవలం ఆ జంట మాత్రమే కాకుండా, ఏ సంబంధం లేని మరో ఉద్యోగి కూడా బలి కావాల్సి వచ్చింది. చెక్కపల్లి బ్రాంచ్ పోస్టాఫీసులో పని చేస్తున్న చెన్నకేశ్వరి అనే ఉద్యోగిని, ఈ పెళ్లికి సహకరించారనే నెపంతో యువతి బంధువులు చితకబాదారు. విధి నిర్వహణలో ఉన్న ఒక మహిళా ఉద్యోగినిపై ఇలాంటి దాడి జరగడం పోస్టల్ శాఖ సిబ్బందిలో కూడా భయాందోళనలు రేకెత్తించింది.

తీవ్రంగా గాయపడిన సాయిచంద్, చెన్నకేశ్వరిని స్థానికులు నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసులో పోలీసుల పాత్రపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వివాహం జరిగిన వెంటనే తమకు తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణ హాని ఉందని సాయిచంద్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. అయినప్పటికీ మరుసటి రోజే ఇంత పెద్ద దాడి జరగడం పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ఈ దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెబుతున్నారు.

## జర్మనీలో తెలంగాణ యువకుడు దుర్మరణం

**హైదరాబాద్,** ప్రపంచమంతా 2026 నూతన సంవత్సర వేడుకల్లో మునిగి తేలుతున్న వేళ, జర్మనీ నుంచి వచ్చిన ఒక చేదు వార్త తెలంగాణలోని ఓ కుటుంబంలో విషాదం నింపింది. తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్ రెడ్డి ఉన్నత విద్యాభ్యాసం కోసం జర్మనీ వెళ్లి, అక్కడ జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. నూతన సంవత్సరం ఆరంభంలోనే ఈ దుర్ఘటన జరగడం తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. మల్కాపూర్ నుంచి వచ్చిన హృత్రిక్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని, తన కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని కలలుకన్నాడు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన హృతిక్ జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడం తన కుటుంబానికి ఎంతో గర్వకారణంగా భావించాడు. అక్కడే ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. కానీ విధి ఆడిన వింత నాటకంలో అతని ఆశయాలు అర్ధాంతరంగా ముగిసిపోయాయి. జర్మనీ అధికారుల నుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, జనవరి 1న హృతిక్ నివసిస్తున్న అపార్టమెంట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో హృతిక్ లోపలే ఉన్నాడు. మంటలు వేగంగా వ్యాపించడంతో బయటకు వచ్చే మార్గం కనిపించక ప్రాణ భయంతో వేగంగా వ్యాపించడంతో బయటకు వచ్చే మార్గం కనిపించక ప్రాణ భయంతో అతను కిటికీ నుంచి కిందకు దూకాడు. ఈ క్రమంలో అతని తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. స్థానికులు, అగ్ని మాపక సిబ్బంది అతన్ని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అతను మరణించినట్టు వైద్యులు చెప్పారు. భవనంపై నుంచి దూకం, తలకు గాయం కారణంగా యువకుడు మరణించాడని జర్మన్ అధికారులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై జర్మన్ పోలీసులు లోతైన దాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదానికి కచ్చితమైన కారణం ఏంటీ, భవనంలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా అన్న కోణాల్లో విచారణ జరుగుతోంది. భారత రాయబారి కార్యాలయం ఈ విషయంలో యాక్టివ్‌గా స్పందించింది. హృతిక్ రెడ్డి కుటుంబానికి సమాచారం అందించడంతోపాటు మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేందుకు అవసరమైన దౌత్యపరమైన చర్యలు చేపట్టింది. ఎంబసీ అధికారులు జర్మన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అవసరమైన పేపర్ వర్క్ , క్లియరెన్స్‌లను పూర్తి చేస్తున్నారు. హృతిక్ మరణవార్త మల్కాపూర్ గ్రామానికి చేరగానే అక్కడ నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది. తన కుమారుడు ఉన్నత చదువులు చదివి తిరిగి వస్తాడని ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు, నూతన సంవత్సర కానుకా శవమై వస్తున్నాడన్న వార్త విని గుండ పగిలేలా విలపిస్తున్నారు. గ్రామస్తులు, బంధువులు హృతిక్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు తరలి వస్తున్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఒక ఆదర్శంగా నిలిచిన హృతిక్ ఇలాంటి స్థితిలో తిరిగి రావడం గ్రామ యువతను కూడా కలిచి వేస్తోంది.

## కొత్త ఏడాది విషాద ఘటనలు

**హైదరాబాద్,** తెలుగు రాష్ట్రాల్లో 2025కు వీడ్కోలు పలుకుతూ, 2026కు స్వాగతం పలికే క్రమంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో విషాదాలు చోటు చేసుకున్నాయి. పల్లె నుంచి పట్టణం వరకు సామాన్యులు, సెలబ్రిటీలు అంతా ఉత్సాహంగా వేడుకల్లో మునిగిపోయారు. పలు చోట్ల జరిగిన ఘోర ప్రమాదాలు, ఘర్షణలు పండగ పూట తీరని దుఃఖాన్ని నింపాయి.

### అనంతపురంలో అమానవీయ ఘటన

అనంతపురం జిల్లా రాప్తాడు మండల పరిధిలోని హార్మోనీ సిటీలో అమానవీయ ఘటన జరిగింది. కొత్త సంవత్సరం సందర్భంగా ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ సహా ఇతర సెలబ్రిటీలు భారీ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ పనుల కోసం వెళ్లిన షౌకత్ అనే కుర్రాడు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయాడు. జనరేటర్ పవర్ సప్లైలో తలెత్తిన లోపం కారణంగా యువకుడు మృతి చెందాడు. అయితే దీన్ని పట్టించుకోకుండా ఈవెంట్ నిర్వాహకులు సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు. ఈవెంట్ వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లాలని చూసినా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈవెంట్ కోసం వెయ్యి నుంచి పాతిక వందల వరకు వసూలు చేసిన నిర్వాహకులు భద్రతను గాలికి వదిలేశారని మృతుడి బంధువులు ఆరోపించారు.

### జగద్గిరిగుట్టలో బిర్యానీ విషాదం

మేడ్చల్ జిల్లా జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీ నగర్‌లో స్నేహితులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న విందు ప్రాణాంతకంగా మారింది. 31వ తేదీ రాత్రి మద్యం సేవించి, బిర్యానీ తిన్న మొత్తం 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాండు అనే 53ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వేడుకల వేళ ఆహార నాణ్యత, మద్యంలో కల్తీ జరిగే అవకాశం ఉన్నందున ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### అంతర్వేది బీచ్‌లో విషాదం

కోస్తాంధ్రలో వేడుల కోసం యువతకు సముద్రం మృత్యు పాశమైంది. కాకినాడకు చెందిన ముగ్గురు యువకులు అంతర్వేది బీచ్‌కు తమ థార్ కారులో వెళ్లారు. రాత్రి 1 గంటల తర్వాత బీచ్‌లో డ్రైవ్ చేస్తుండగా అన్నా చెల్లెళ్ల గట్టు వద్ద మలుపును గమనించక పోవడంతో కారు నేరుగా సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు చాకచక్యంగా కారు నుంచి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. మరో యువకుడు కారుతో సహా సముద్రంలో మునిగిపోయాడు. జగ్గయ్యపేటలో కేక్ కటింగ్ వివాదం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వేడుకల ఉత్సాహం హింసకు దారి తీసింది. తొర్రగుంటపాలెం రోడ్డుపై కొందరు యువకులు నడిరోడ్డుపై కేక్ కట్ చేయడానికి ప్రయత్నించారు. అదే సమయంలో కారులో వచ్చిన యువకులు వారితో ఘర్షణ పడ్డారు. ఈ వివాదం ముదిరింది. కారులో ఉన్న యువకులపై దాడి చేశారు. తీవ్ర గాయాలతో వారంతా ఆసుపత్రిలో చేరారు.

## టీటీడీ కొత్త ప్రయోగం సక్సెస్



**తిరుమల,** కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తుల గంటల తరబడి నిరీక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధునిక టెక్నాలజీతో చెక్ పెట్టింది. ఇటీవల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చినా, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఎఐఅఅ), స్లాటెడ్ దర్శన విధానంతో గంటల వ్యవధిలోనే శ్రీవారి దర్శనం కల్పించి ప్రశంసలు అందుకుంటోంది. ఈ కొత్త విధానం విజయవంతం కావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో తిరుమలకు భక్తులు పోటెత్తారు. తొలిరోజే ఏకంగా 67,000 మంది స్వామివారిని దర్శించుకున్నారు. అయినా ఎక్కడా తోపులాటలు, గంటల తరబడి నిరీక్షణ లేకుండా కేవలం 1.5 నుంచి 4 గంటల్లోనే దర్శనం పూర్తయింది. ఇందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటరే కారణం. 2025 సెప్టెంబర్‌లో బ్రహ్మోత్సవాల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు 300కి పైగా సీసీటీవీ కెమెరాలు, 42 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను అనుసంధానించారు. ఈ వ్యవస్థ ఆలయ ప్రాంగణాన్ని 3డీ నమూనా రూపంలో తెరపై చూపిస్తుంది. ఏదైనా ప్రాంతంలో 500 మందికి పైగా భక్తులు గుమికూడితే ఆ ప్రాంతం ఎరుపు రంగులోకి మారి అధికారులను అప్రమత్తం చేస్తుంది. 500 లోపు భక్తులు ఉంటే పచ్చ రంగులో, క్యూలైన్లు సాఫీగా సాగుతుంటే పసుపు రంగులో కనిపిస్తుంది. దీంతో రద్దీ పెరిగే ప్రాంతాలను ముందే గుర్తించి, సిబ్బందిని అక్కడికి పంపించి క్యూలైన్లను వేగంగా ముందుకు కదిలేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ టెక్నాలజీ, ముందుగా బుక్ చేసుకున్న టైమ్ స్లాట్ విధానం కలసి రావడంతో వైకుంఠ ఏకాదశి దర్శనాలు విజయవంతంగా పూర్తయ్యాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. భక్తుల నుంచి మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో, జనవరి 2 నుంచి సర్వదర్శనం భక్తులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని, భవిష్యత్తులో లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించేందుకు కూడా ఈ టెక్నాలజీని విస్తరించాలని టీటీడీ యోచిస్తోంది.

### తిరుమలలో వైభవంగా చక్రస్నానం..

తిరుమల పుణ్యక్షేత్రంలో వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం వైభవంగా జరిగింది. బుధవారం తెల్లవారుజామున ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీనిని "పుష్కరిణి తీర్థ ముక్కోటి" అని కూడా పిలుస్తారు.సందర్భంగా, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య చక్రత్తాళ్వార్‌కు పవిత్ర స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2026 జనవరి నెలలో శ్రీవారి ఆలయంలో జరుగనున్న విశేష పర్వదినాల జాబితాను కూడా విడుదల చేసింది. భక్తుల సౌకర్యార్థం ఈ వివరాలను ముందుగానే ప్రకటించింది.జనవరి 4: శ్రీవారి ప్రణయ కలహ మహోత్సవం. జనవరి 8: శ్రీవారి ఆలయంలో పెద్ద శాత్తుమొర. జనవరి 12: ఆలయంలో అధ్యయనోత్సవాలు సమాప్తి. జనవరి 13: శ్రీవారు తిరుమల నంబి సన్నిధికి వేంచేపు. జనవరి 14: భోగి పండుగ. జనవరి 15: మకర సంక్రాంతి. ఈ రోజు నుంచి సుప్రభాత సేవ తిరిగి ప్రారంభమవుతుంది. జనవరి 16: కనుమ పండుగ. ఈ సందర్భంగా శ్రీవారు పార్వేట మండపానికి వేంచేస్తారు. జనవరి 18: పురందరదాసుల ఆరాధన మహోత్సవం. జనవరి 23: వసంత పంచమి. జనవరి 25: రథ సప్తమి. భారీగా లడ్డూల విక్రయంతిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం.2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది

# జేసీ ప్రభాకరరెడ్డి..దీక్ష

**అనంతపురం,** జేసీ ప్రభాకర్ రెడ్డి .. ఈ పేరు గురించి రాష్ట్రంలో అందరికీ తెలుసు. ఆయన ఒక్క సారే ఎమ్మెల్యే అయ్యారు కానీ.. మళ్లీ మున్సిపల్ వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలిచి మున్సిపల్ చైర్మన్ అయ్యారు. ఎందుకంటే ఊరుని అభివృద్ధి చేసుకోవాలని అంటున్నారు. ఆయనకు ఊరు మీద అంతటి ప్రేమ ఉంటుంది. హఠాత్తుగా ఆయన దీక్ష ప్రారంభించారు. కొత్త ఏడాదిలో ఆయన దీక్షచేస్తున్నారంటే అందరూ ఏదో లొల్లి ఉంటుందని అనుకున్నారు కానీ.. ఆయన దీక్ష ఈ సారి వెరైటీగా ఉంది. తన ప్రవర్తన గురించి తాడిపత్రిలో అందరూ ఏవోవో అనుకుంటున్నారని.. అందరూ తన కోపాన్నే చూస్తున్నారని కానీ తన లక్ష్యం ఊరుని బాగు చేసుకోవడానికేనని ఆయన చెబుతున్నారు. తాడిపత్రి కోసం ఎన్ని పనులు చేశాను. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ గా తాను ఎంత నిధులు ఖర్చు చేశాను, ఏ ఏ అభివృద్ధి పనులకు ఎంత వెచ్చించాను అనే వివరాలను ఫ్లెక్సీలో ముద్రించి తన దీక్ష దక్షర ఏర్పాటు చేశారు. గాంధీ బొమ్మ సెంటర్ లో దీక్షా వేదిక ఏర్పాటు చేస్తున్న ఆయన తన మనసులోని అభిప్రాయాలను ప్రజలకు చెప్పారు. తన ప్రవర్తనపై ప్రజల్లో అపోహల ?ఉన్నాయని ప్రజల అభిప్రాయం మేరకే తన ప్రవర్తనను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. 2026లో తాడిపత్రిని మరింత అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. ప్రజలకు ఏమైనా సందేహాలుంటే తనను నేరుగా సంప్రదించేందుకు ఫోన్ ద్వారా కూడా అందుబాటులో ఉంటానని చెబుతున్నారు. వారు అడిగే ప్రతి రూపాయికి లెక్క చెప్తా అని ప్రకటించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇటీవలి కాలంలో విచిత్రంగా ప్రవర్తిస్తున్నారన్న అభిప్రాయాలు పట్టణ వాసుల్లో ఉన్నాయి. ఆయన తరచూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతూండటంతో ఆయన ఇలా తనను సరిదిద్దాలని దీక్ష చేపట్టారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. తాడిపత్రి మున్సిపల్ కు కూడా ఎన్నికలు జరుగుతాయి. ఈ క్రమంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా తన పనితీరును ప్రజల ముందు పెట్టారని.. అంటున్నారు. వివాదాస్పద అంశాల విషయాలనూ మార్చుకుంటానని ఆయన చెప్పడం ఆసక్తికరంగా మారుతోంది. దేశంలోని అత్యుత్తమ మునిసిపాలిటీల్లో ఒకటిగా తాడిపత్రి గుర్తింపు పొందింది. అయితే అక్కడ రాజకీయాల కారణంగా ఎప్పుడూ తాడిపత్రి అభివృద్ధి గురించి పెద్దగా ప్రచారంలోకి రాదు. ఆ నగరంలో పచ్చనదం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఇంటి ముందు చెట్లు పెంచకపోతే జేసీ ప్రభాకర్ రెడ్డి అంగీకరించరు. ఆయన సోదరుడు జేసీ దివాకర్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన మున్సిపాలిటీ చైర్మన్ గా పని చేసేవారు. ఊరు విషయంలో ప్రతి విషయాన్ని ఆయన చాలా జాగ్రత్తగా డీల్ చేస్తారు.

# సంపాదకీయం

## వడివడిగా టాప్ 3 అడుగులు..

**భారత్ 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 8.2 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందిన భారత్.. 2030 నాటికి జర్మనీని సైతం వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ వినియోగం, ప్రభుత్వ సంస్కరణలే ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని నిపుణులు చెబుతున్నారు.ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. తన అద్భుతమైన వృద్ధి పథంతో జపాన్‌ను వెనక్కి నెట్టి.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేస్తూ.. దేశ ఆర్థిక బలం 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు అమెరికా, చైనా, జర్మనీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు.. మూడో స్థానంలో ఉన్న జర్మనీని వెనక్కి నెట్టేందుకు భారత్ ఉవ్విళ్లూరుతోంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో చైనా ఉంది. తాజాగా జపాన్‌ను అధిగమించిన భారత్ నాలుగో స్థానానికి చేరుకుని.. ఇక మూడో స్థానంలో ఉన్న జర్మనీకి గట్టి పోటీనిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం అద్భుతమైన వృద్ధిని సాధించింది. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ.. దేశీయంగా ప్రైవేట్ వినియోగం భారీగా పెరగడం, పటిష్టమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఈ విజయం సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఇదే వేగాన్ని కొనసాగిస్తే.. రాబోయే 2.5 నుంచి 3 ఏళ్లలోనే జర్మనీని వెనక్కి నెట్టి.. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, మూడీస్ కూడా భారత ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించాయి.ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత శాతం తగ్గడం, ఎగుమతులు భారీగా పెరగడం వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయి. రాబోయే నాలుగేళ్లలో అంటే 2030 నాటికి భారత్ 7.3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా ఎదుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వేగవంతమైన పురోగతి అమెరికా, చైనా వంటి దేశాల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. భారత్ జీడీపీ పెరుగుదల రేటు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండటం ఈ మార్పుకు కారణం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'స్థిరంగా లేని' డెడ్ ఎకానమీ అని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మన దేశంలోని విపక్ష నేతలు వంత పాడారు. అయిత ఎవరేమన్నా.. దేశ ఆర్థిక పురోగతి మాత్రం ఆగడం లేదు. వేగంగా దూసుకుపోతోంది.భారత ఆర్థిక బలోపేతాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అధిక టారిఫ్‌లు విధించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలకు సూచిక. చైనా కూడా అంతర్గత సమస్యలు, సరిహద్దు విషయాల్లో భారత్‌ను రెచ్చగొడుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఉత్తేజపరచడం ఈ వ్యూహంలో భాగమే.భారత ప్రభుత్వం రక్షణ, ఆర్థిక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెంచుతోంది. స్వయం సమృద్ధి, ఆధునికీకరణ కార్యక్రమాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ శక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. భారత్ పొరుగు దేశాల్లో ప్రభావం పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు.అమెరికా, చైనా భారత ఆర్థిక ఆవిష్కరణలను సహించలేకపోతున్నాయి. పొరుగు దేశాలపై పన్నులు, రాజకీయ ఒత్తిడి ద్వారా భారత్‌ను అడ్డుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ భారత్ అడుగులు ఆపకుండా ముందుకు సాగుతోంది. 2030 నాటి మూడో స్థానం ఈ పోరాటంలో విజయానికి చిహ్నం.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశంగా ఎదగాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బలమైన నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక పురోగతి దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఇక భారత్ ఇకపై కేవలం విదేశీ సహాయం పొందే దేశం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అవతరించింది. అనేక దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలను అందిస్తోంది. బడ్జెట్ గణాంకాల ప్రకారం.. భారత్ నుండి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశం భూటాన్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భూటాన్ దాదాపు రూ.2,068.56 కోట్ల సహాయం పొందింది. అయితే ఈ మొత్తం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువ. 2023-24లో భూటాన్ కోసం సవరించిన సంఖ్య రూ.2,398.97 కోట్లు. భూటాన్ తర్వాత నేపాల్, మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలు భారతదేశం సహాయ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.**

**భూటాన్‌కు రూ.2,068.56 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు ఇచ్చింది. అదనంగా మారిషస్‌కు రూ.370 కోట్లు, మయన్మార్‌కు రూ.250 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు కేటాయించారు. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ దేశాలు రూ.200 కోట్లు అందుకోగా, బంగ్లాదేశ్ రూ.120 కోట్లు, సీషెల్స్ రూ.400 కోట్లు, లాటిన్ అమెరికన్ దేశాలు రూ.300 కోట్లు అందుకుంటాయి.మనం అనేక దేశాలకు రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర దేశాల నుంచి మనం కూడా రుణాలు తీసుకుంటున్నాం. మార్చి 2020 చివరి నాటికి భారతదేశం బాహ్య రుణం దాదాపు రూ.558.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ప్రధానంగా వాణిజ్య రుణాలు, డిపాజిట్ల నుండి పెద్ద మొత్తంలో సహకారం కారణంగా ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం ఓఓఇ రంగం, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన సేవలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి కూడా రుణాలు తీసుకుంది.**

## పెద్దిరెడ్డికి చెక్ పెట్టేందుకేనా...

**తిరుపతి,** సీఎం చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా..అందులో ఏదో ఒక పొలిటికల్ కోణం ఉంటుంది. ఇది కామన్. చంద్రబాబు పనితీరు మీద అవగాహన వాళ్లు ఎవరైనా చెప్పే మాట ఇదే. ఇప్పుడు జిల్లా పునర్విభజన విషయంలో కూడా చంద్రబాబు వ్యూహాత్మక డెసిషన్ తీసుకున్నారన్న టాక్ వినిపిస్తోందిగత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడంతో పాటు..ప్రజలకు పాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేశారు. అయితే పాత జిల్లాల్లో అన్నమయ్య జిల్లా పేరు ఉన్నప్పటికీ.. ఆ జిల్లా మ్యాపే మారిపోయింది. అన్నమయ్య జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గాన్ని ఒక్కో జిల్లాల్లో కలిపేసింది కూటమి సర్కార్.అయితే ఒక్క రాయచోటి ప్రజల కోసమే జిల్లా చేయలేమని.. సాంకేతిక అంశాలు ఎన్నో ముడిపడి ఉంటాయని సీఎం చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. కానీ అన్నమయ్య జిల్లా విభజన వెనక పెద్ద స్కెచ్చే ఉందన్న టాక్ బయలుదేరింది. రాజకీయంగా రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బలంగా నాటుకుపోయిన పెద్దిరెడ్డి ఫ్యామిలీ ప్రభావాన్ని తగ్గించాలన్నదే చంద్రబాబు వ్యూహమంటూ చర్చ జరుగుతోంది.అన్నమయ్య జిల్లా విషయంలో అటు ప్రజల కోరిక నేరవేరుస్తూ..ఇటు తన పొలిటికల్ స్కెచ్ వర్కౌట్ అయ్యేలా బాబు డెసిషన్ తీసుకున్నారన్న ప్రచారం మొదలైంది. అటు స్వామికార్యం..ఇటు స్వకార్యం రెండూ నెరవేరినట్లు అయిందన్న టాక్ కూడా నడుస్తోంది.వైసీపీ హయాంలో కుప్పంలో చంద్రబాబుకు గడ్డు పరిస్థితులను క్రియేట్ చేశారు. 2024లో అధికారంలో వచ్చాక చంద్రబాబు కూడా తిరిగి ఇచ్చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. కుంభకోణాల ఉచ్చులో ఇరుక్కుపోయిన పెద్దిరెడ్డి ఫ్యామిలీని..రాజకీయంగా కూడా దెబ్బతీసేలా పావులు కదుపుతున్నారని అంటున్నారు.

పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గాన్ని చిత్తూరు జిల్లా పరిధి నుంచి అన్నమయ్య జిల్లా పరిధిలో మార్పించారు.దీంతో రాజంపేట లోక్‌సభ నియోజకవర్గంలో పెద్దిరెడ్డి ప్రభావాన్ని తగ్గించే ప్లాన్ ఉందంటున్నారు. ఇక నకిలీ మద్యం కేసులో పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తంబళ్లపల్లె ఉండటం మరో అస్త్రం దొరికినట్లు అయిందంటున్నారు. అటు భూ కుంభకోణం, ఇటు లిక్కర్ స్కామ్ ఆరోపణల్లో చిక్కుకున్న పెద్దిరెడ్డి కుటుంబం..ఇటు రాజకీయంగా కూడా ఇబ్బందుల పాలయ్యే పరిస్థితిని క్రియేట్ చేస్తున్నారటఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధులున్న అన్నమయ్య జిల్లాను మూడు నియోజకవర్గాలకు పరిమితం చేశారు. ఆ మూడు నియోజకవర్గాల్లో రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లా పరిధిలోకి తెచ్చారు.కోడూరును తిరుపతి జిల్లాలో మెర్జ్ చేశారు.

రాయచోటిని కొత్తగా ఏర్పడే మదనపల్లి జిల్లాలో కలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తూ నిర్ణయం తీసుకోవడంతో..రాయచోటి జిల్లా కేంద్రాన్ని కోల్పోయింది. ఇటు చిత్తూరు జిల్లాకు పుంగనూరు దూరం కావడంతో చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ప్రభావం తగ్గుతుందనేది టీడీపీ అంచనా అంటున్నారు.అన్నమయ్య జిల్లాకు చెందిన రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మూడు కీలక అసెంబ్లీ నియోజకవర్గాలు మూడు జిల్లాల పరిధుల్లోకి వెళ్లిపోయాయి. దీంతో ఆ మూడు సెగ్మెంట్లపై కూడా పెద్దిరెడ్డి ఫ్యామిలీ పట్టు కోల్పోవడం ఖాయమని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారట. ఇలా పెద్దిరెడ్డి కుటుంబం రాజకీయ ఆధిక్యతను దెబ్బతీసే స్కెచ్ వేశారన్న టాక్ వినిపిస్తోంది.

## పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ,** భారత్ ఒమాన్ మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు చరిత్రలో లోతుగా పాతుకుపోయాయి. చత్రపతి శివాజీ నుంచి గ్రాండ్ ముఫ్తీ వరకు సత్సంబంధాలు, మస్కట్‌లో భారతీయ వ్యాపారుల స్థిరపడడం ఈ బంధాల చిహ్నాలు. ఇటీవల డిసెంబర్ 29న ప్రారంభమైన కౌండిన్య షిప్ యాత్ర ప్రాచీన నావికా మార్గాలను పునరుద్ధరించి ఈ వారసత్వాన్ని గుర్తు చేసింది.ఇదిలా ఉంటే ప్రధాని మోదీ ఇటీవల ఒమాన్‌లో పర్యటించారు. భారత ఎగుమతులపై సుంకాలు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. ఇంధన రంగం, పర్యాటకం, ప్రబల సాంకేతికతలపై 4 బిలియన్ డాలర్ల ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తూ భారత ఆర్థిక ప్రభావాన్ని పెంచుతాయి.ఒమాన్ సుల్తాన్ అనుమతితో డుకం ఎయిర్‌బేస్, డకం పోర్టులో భారత నౌకాదళానికి ప్రవేశం లభించింది. హిందూ మహాసముద్రంలోకి ఆఫ్ ఆర్మోజ్ జలసంధి సమీపంలో ఉన్న ఈ స్థావరం యుద్ధనౌకల రిపేర్లు, ఇంధన పునరునామి అవకాశాలను అందిస్తుంది. పడవల రాకపోకలపై నిఘా పెట్టే సామర్థ్యం భారత్‌కు కీలక ప్రయోజనం.చిబూటీలోని భారత స్థావరంతోపాటు డుకం ఆధారం చైనా, అమెరికా నౌకలపై పరిశీలన అవకాశాన్ని కల్పిస్తుంది. పాకిస్తాన్ గ్వాదర్ పోర్టు, ఇరాన్ చాబహార్ పోర్టులకు సమీపంలో ఉండటం వల్ల అచేబియా జలాల్లో శత్రు కదలికలు గమనించవచ్చు. డుకం?చాబహార్ సమీకరణం ప్రాంతీయ ఆధిపత్యానికి బలమైన స్థాపన.ఒమాన్‌తో భారత్ సైనిక వ్యాసాలు ఏటా జరుగుతాయి. 'నసీముల్ బహార్' పేరిట నౌకా దళాలు, ఈస్టర్న్ బ్రిడ్జి వద్ద వాయుసేనలు, భూసైన్యాల మధ్య శిక్షణలు ప్రాంతీయ భద్రతకు బలం చేకూరుస్తాయి. రస్సెల్ హగ్‌లోని సిగ్నలింగ్ పోస్ట్ ఆఫ్ ఆర్మోజ్ ద్వారా 30% ప్రపంచ ఆయిల్ రవాణాపై నియంత్రణ పొందవచ్చు.పాక్‌కు డుకం ఒప్పందం తీవ్ర దెబ్బ. అరబియా సముద్రంలో భారత పటిష్ఠం పెరగడం వల్ల గ్వాదర్ ప్రభావం తగ్గుతుంది. ఒమాన్‌తో భారత్‌కు ఉన్న చారిత్రక విశ్వాసం ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త సమతుల్యతను తీసుకొస్తుంది.

## అప్పు కోటి 75 లక్షలు... వడ్డీతో కలిసి 147 కోట్లు

**సింగపూర్,** అప్పులు తీసుకుంటే సకాలంలో చెల్లించాలి. లేకపోతే వడ్డీలు, వాటి మీద చక్రవడ్డీలు, ఫైన్లు ఇలా తడిసిమోపెడు అవుతూ ఉంటాయి. అప్పు తీర్చలేని పరిస్థితి ఉంటే.. అసలు రుణాలు తీసుకోకపోవడమే బెటర్ అంటూ ఎంతో మంది ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ చాలా మంది అదే ఊబిలోకి చిక్కుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలా ఎంతో మంది అప్పులు తీసుకుని.. వాటిని కట్టలేక తిప్పలు పడుతూ ఉన్న ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడ్డవారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా సింగపూర్‌కు చెందిన ఒక వ్యక్తి రూ.1.75 కోట్ల అప్పు తీసుకుంటే.. వడ్డీ, పెనాల్టీల కారణంగా అది ఏకంగా రూ.147 కోట్లకు చేరిన విస్తుపోయే ఉదంతం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారాన్ని పరిశీలించిన సింగపూర్ హైకోర్టు జడ్జి ఫిలిప్ జేయరత్నం.. తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఈ ఘటన మనస్సాక్షిని కలిచివేసేది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగపూర్‌లోని ఒక లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారి వద్ద ఆ వ్యక్తి.. అప్పు తీసుకోగా.. అది అతడి జీవితాన్నే తలకిందులు చేసింది

. 2010లో ఆ వ్యక్తి తన అవసరాల కోసం సుమారు రూ.1.75 కోట్ల అప్పు తీసుకున్నాడు. అందుకు నెలకు 4 శాతం (ఏడాదికి 48 శాతం) చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నాడు.వాయిదా చెల్లించడం ఆలస్యమైతే నెలకు 8 శాతం అదనపు వడ్డీ, ఆలస్యంగా చెల్లిస్తే.. ప్రతీ నెలా రూ.1.75 లక్షలు ఫైన్‌గా నిర్ణయించారు. దీంతో అది కేవలం 4 ఏళ్లలోనే అంటే 2014 నాటికి ఆ అప్పు రూ.21 కోట్లకు చేరింది. 2021 నాటికి అది ఏకంగా రూ.147 కోట్లకు ఎగబాకింది. అతడు తీసుకున్న అప్పు కొండలా పేరుకుపోయి అప్పు తీర్చలేకపోయిన తరుణంలో తన సొంత ఇంటిని ఆ వడ్డీ వ్యాపారికి విక్రయించాల్సి వచ్చింది. ఆ ఇంటిని రూ.14 కోట్లకుఆ వడ్డీ వ్యాపారి సంస్థ డైరెక్టరుకే అమ్మేసినప్పటికీ అతని అప్పు తీరలేదు. ప్రస్తుతం అతను అదే ఇంట్లో తన కుటుంబంతో కలిసి నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల అద్దె చెల్లిస్తున్నాడు.అద్దె చెల్లించలేదనే కారణంతో డైరెక్టర్ కోర్టుకు వెళ్లగా.. ఆ అప్పు పెరిగిన తీరు చూసి సింగపూర్ హైకోర్టు జడ్జి ఆశ్చర్యపోయారు. అంత తక్కువ అప్పు అంత భారీ స్థాయికి ఎలా చేరిందనే దానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. వడ్డీ వ్యాపారి కావాలనే మోసం చేశాడా లేదా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించారా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. రూ.1.75 కోట్ల అప్పు కోట్లలోకి చేరడం అన్యాయమని.. ఇది సమాజ నియమాలకు విరుద్ధమని జడ్జి పేర్కొన్నారు. సింగపూర్‌లో 2015 అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారులు నెలకు 4 శాతానికి మించి వడ్డీ వసూలు చేయకూడదు. లేట్ పేమెంట్ ఫీజు నెలకు రూ.4200కు మించకూడదు. కానీ ఈ వ్యక్తి అప్పు 2010లో తీసుకోవడం వల్ల పాత నిబంధనల లొసుగులను వడ్డీ వ్యాపారి అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

**హైదరాబాద్:** నూతన సంవత్సర వేడుకలు హైదరాబాద్‌లో విషాదంగా మారాయి. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో న్యూ ఇయర్ సందర్భంగా గత రాత్రి 17 మంది కలిసి వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మద్యం సేవించి, బిర్యానీ తిన్న అనంతరం వారు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు.వారిలో పాండు (53) పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మరో 15 మంది అపస్మారక స్థితికి చేరుకోవడంతో వారిని తక్షణమే నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మద్యం లేదా ఆహారంలో కలుషితం కారణమా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

## అస్త్రాలు..శస్త్రాలు..రెడీ

**హైదరాబాద్,** బహిరంగ సభ అయినా..మీడియా సమావేశం అయినా..చిట్ చాట్ అయినా..సందర్భం ఏదైనా మాజీ సీఎం కేసీఆర్ పేరు ఎత్తకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేరు. పోనీ కేసీఆర్ పేరు తీసుకుని వదిలేస్తారా అంటే..ఎడాపెడా మాటలు తూటాలు పేలుస్తారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లు, కేసీఆర్ అభిమానులు హర్ట్ అవుతున్నారట.అలాంటిది కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..వివిధ అంశాలపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై నోరుజారకుండా ఉంటారా.? ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న అంశమట. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని సవాల్ విసురుతున్నారని డౌట్ పడుతున్నారట బీఆర్ఎస్ లీడర్లు. బాస్ సభకు వెళ్తే మంచిదా.? లేకపోతే ప్రెస్‌మీట్లకే పరిమితమైతే బెటరా అనే డైలమాలో ఉన్నారట కారు పార్టీ ముఖ్యనేతలు. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు గులాబీ బాస్ హాజరవుతారన్న టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ రసవత్తరంగా జరగనుందని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటారన్న ప్రచారం సామాన్య జనంలో క్యూరియాసిటీని పెంచుతోంది.అయితే కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్నదానిపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కేసీఆర్ గౌరవానికి సభలో భంగం వాటిల్లే ఛాన్స్ ఉందని గులాబీ పార్టీ ముఖ్యనేతలు ఆవేదన చెందుతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కారు పార్టీ లీడర్ల ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి మాట తీరే కారణమంటున్నారు.కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డి ఒంటికాలిపై లేస్తున్నారు. కేసీఆర్ పేరును ప్రస్తావించి మరీ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు సీఎం. అంశం ఏదైనా కేసీఆర్ పేరును ప్రస్తావించి తీవ్రస్థాయిలో మండిపడుతూ వస్తున్నారు రేవంత్. అయితే సీఎం అడ్డూ అదుపు లేకుండా..కేసీఆర్‌ను విమర్శిస్తే ఆయన గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారట.రేవంత్‌కు కౌంటర్ ఇచ్చేందుకు మైక్ కట్ చేయకుండా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఇస్తారా లేరా అన్న డౌట్ కూడా వ్యక్తం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని పదే పదే సవాల్ విసురుతున్నారని, అందుకే బాస్ సభకు వెళ్తే బావుంటుందా..వెళ్లకపోవడమే మంచిదా అన్న ఊగిసలాటలో ఉన్నారట కారు పార్టీ లీడర్లు.అయితే కేసీఆర్ సభకు హాజరుపై పూర్తిస్థాయిలో క్లారిటీ లేదు. నందినగర్ నివాసం నుంచి సార్ ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో సభకు వస్తారా రారా అన్నది డౌటే. కానీ సభకు హాజరైతే మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్.తనను అవమానించేలా మాట్లాడినా..అధికార పక్షం నేతలు నోరు జారినా..ఎక్కడా టెంప్ట్ కావొద్దని బీఆర్ఎస్ లీడర్లకు ఇండైరెక్ట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారట. ఒకవేళ కాంగ్రెస్ నేతలు స్థాయి దిగజారి..తన పరువుకు నష్టం కలిగించేలా బిహేవ్ చేస్తే ఏం చేయాలో..తనకు తెలుసు అన్నట్లుగా నేతలతో చెప్పుకొచ్చారట కేసీఆర్.సభకు రావాలంటూ సవాల్ విసిరి..వ్యక్తిగత విమర్శలు చేశారని ఎక్స్‌పోజ్ చేసి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయాలనే వ్యూహం కూడా ఉందట. అందుకే ఈ సారి పరీక్ష మనకు కాదు..అధికార పక్షానికే అంటున్నారట గులాబీ బాస్. వాళ్ల ఓపిక..తీరిక..మనమ్ మాత్రం సబ్జెక్ట్ తోనే కొడుతాం..పాయింట్ టు పాయింట్ మాట్లాడుతాం..ఎవరేంటో ప్రజలే డిసైడ్ చేస్తారు..డోంట్ వర్రీ అంటూ లీడర్లకు దిశానిర్దేశం చేశారట కేసీఆర్. సార్ సభకు వెళ్తే చర్చలు..వాగ్వాదాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

## హామీల అమల కోసం కసరత్తు

**హైదరాబాద్,** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు.

తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. 2028 లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగాల్సిన సమయంలో 2026లోకి మరికొద్ది గంటల్లో అడుగు పెట్టబోతున్నాం. అంటే చివరి ఏడాది ఎన్నికల సంవత్సరం. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు సమయం ఉంది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న పుటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంతృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. ఈసారి బీసీల ఓటు బ్యాంకు ఏ పార్టీ గెలుపునకు అయినా కీలకంగా మారనుండటంతో 2026లో రేవంత్ సర్కార్ తీసుకునే ప్రతి నిర్ణయమూ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించక మానదు. అలాగే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన వాటిని కూడా ఈ ఏడాది అమలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే పార్టీకి నష్టం చేకూరే అవకాశముంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ సర్కార్ కు ఈ ఏడాది అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలత పెరుగుతుందా? అన్నది తేలనుంది.

## మెదక్‌లో ఇండస్ట్రియల్ జోన్

మెదక్, జనవరి 1, (న్యూస్ పల్స్)మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 36 ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు కీలక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ దాదాపు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.కొండాపూర్ పారిశ్రామికవాడలో మొత్తం 64 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వీటిలో ఇప్పటికే 36 పరిశ్రమలు తమ భవన నిర్మాణాలు, యంత్రాల అమరికను పూర్తి చేసుకున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

తక్షణమే 5,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన 28 పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని, అవి కూడా పూర్తయితే ఉపాధి సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారుపరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకూడదని మంత్రి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయడంలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సులభమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం చూపిస్తున్న చొరవ పట్ల కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు కె. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు తెలిపారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, జాతీయ రహదారుల అనుసంధానం మెరుగ్గా ఉండటంతో మెదక్ జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఉన్న ఫార్మా, ఇంజనీరింగ్ రంగాలతో పాటు కొత్తగా వస్తున్న ఈ 64 పరిశ్రమలు జిల్లా ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ప్రభుత్వం కూడా 'సింగిల్ విండో' సిస్టమ్ ద్వారా పరిశ్రమలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండటంతో కొండాపూర్ ప్రాంతం త్వరలోనే ఒక మేజర్ ఇండస్ట్రియల్ జోన్‌గా అవతరించనుంది.

## ఎమ్మెల్యే సత్యం నాయకత్వంలో చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి

**- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**

**- ఎమ్మెల్యే డాక్టర్ సత్యం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘన సన్మానం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ను గురువారం బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డితో కలిసి నూతన ఆంగ్ల సంవత్సరం-2026 సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టెపల్లి సుధాకర్ మాట్లాడుతూ,"కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న కృషి ప్రశంసనీయం. 2026 సంవత్సరంలో కూడా ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఆయన అడుగులు వేయడం ఆనందంగా ఉంది" అని అన్నారు.?

## జిల్లాస్థాయి మాథ్స్ టాలెంట్ టెస్టులో లక్ష్మీపతి ప్రతిభ

**- జాగిర్యాల సర్పంచ్ గడల ప్రసాద్ ఘన సన్మానం అభినందనలు**



భీంగల్ (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని జాగిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లక్ష్మీపతి జిల్లాస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా, జాగిర్యాల గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్ గురువారం విద్యార్థిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడల ప్రసాద్ మాట్లాడుతూ,"గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రతిభలో ఏమాత్రం తగ్గరని లక్ష్మీపతి నిరూపించాడు. కష్టపడి చదివితే ఏ స్థాయి అయినా సాధించవచ్చు. లక్ష్మీపతి సాధించిన ఈ విజయం జాగిర్యాల గ్రామానికే గర్వకారణం. ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

## బోయినిపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్ర గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బోయినిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల



మోహన్, ఉప సర్పంచ్ మెరుపుల చందన - జలందర్, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్యతో పాటు బోయినిపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి, నూతన ఆంగ్ల సంవత్సరం-2026 శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని, అన్ని వర్గాల సమన్వయంతో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. కురుమ సంఘం నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. 2026 నూతన సంవత్సరంలో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

## బోయినిపల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్ర గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బోయినిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల మోహన్, ఉప సర్పంచ్ మెరుపుల చందన - జలందర్, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్యతో పాటు బోయినిపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి, నూతన ఆంగ్ల సంవత్సరం-2026 శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని, అన్ని వర్గాల సమన్వయంతో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. కురుమ సంఘం నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. 2026 నూతన సంవత్సరంలో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

## కేంద్ర విదేశాంగ శాఖ సమర్థ చర్యలు

# తెలుగు యువతకు రక్షణ

**- థాయిలాండ్-మయన్మార్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు విముక్తి**

**- నకిలీ ఉద్యోగాల పేరిట తెలుగు యువత అక్రమ రవాణా**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల నుంచి బాధితులథాయిలాండ్-మయన్మార్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు విముక్తి లోక్‌సేభ లోక్‌సేభ సభ్యులు అరవింద్ ధర్మపురిథాయిలాండ్-మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని టాచిలేక్, ష్వే కొక్కో, మయావాడీ ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ప్రాంతాల నుండి తెలుగు యువతను నకిలీ ఉద్యోగ ఆఫర్లతో మోసం చేసి, సైబర్ నేరాలకు బలవంతంగా పనిచేయిస్తున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.

**లోక్‌సేభలో అంశం ప్రస్తావనా కేంద్రానికి ఫిర్యాదు**

ఈ అంశాన్ని లోక్‌సేభ సభ్యులు అరవింద్ ధర్మపురి లోక్‌సేభ రూల్ 377 కింద ప్రస్తావించగా, దీనిపై విదేశాంగ శాఖ సమగ్రంగా స్పందించింది.

2,545 మంది భారతీయులు అక్రమంగా తరలింపువిదేశాంగ శాఖ సమాచారం ప్రకారం, ఈ ఘటనల్లో మొత్తం 2,545 మంది భారతీయులు అక్రమంగా తరలించబడినట్లు గుర్తించారు.

2,390 మంది భారతీయులకు విముక్తిభారత రాయబార కార్యాలయాలు (థాయిలాండ్, మయన్మార్) చేపట్టిన చర్యల ఫలితంగా ఇప్పటివరకు

2,390 మంది భారతీయులను విజయవంతంగా రక్షించారు.

**తెలుగు రాష్ట్రాల నుంచి 316 మంది బాధితులు**

ఈ ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ & తెలంగాణకు చెందిన 316 మంది బాధితులుగా గుర్తింపు

అందులో 297 మంది ఇప్పటికే సురక్షితంగా రక్షించబడ్డారు

భారతీయుల భద్రతకు కేంద్రం అత్యున్నత ప్రాధాన్యత

విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని విదేశాంగ మంత్రి డా.ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు.



## ఘనంగా జర్నలిస్ట్ అనిల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**జనం రిపోర్టర్ సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్ యాదవ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజలకు నాయకులకు మధ్యలో వారధిగా పనిచేసేవారు జర్నలిస్టులు అనిల్ యాదవ్ ప్రస్తుతం జనం రిపోర్టర్ దినపత్రికలో సిటీ ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు. తన మాటలో నిజాయితీ, తన పనిలో నమ్మకత్వం తనను ముందుకు నడిపిస్తుంది. సమాజంలో ఉన్న అనేకమైన సమస్యలకు పరిష్కారం చూపేలా తన వార్తలు ఉంటాయి. అనిల్ యాదవ్ " తన కుటుంబం మాత్రమే బాగుండాలి అని కోరుకునే వ్యక్తి కాదు, సమాజాన్ని కూడా తన కుటుంబంగా భావించి సమాజంలో అందరూ బాగుండాలి అని కోరుకునే వ్యక్తి. సామాజిక మార్పు కొరకు తన బాధ్యతను తను సక్రమంగా నెరవేరుస్తారు. అనాధపిల్లలకు వృద్ధులకు కూడా తనవంతుగా సహాయం చేస్తూ ఉంటారు. అనిల్ యాదవ్ యొక్క జన్మదిన వేడుకలు మీడియా మిత్రులతో కలిసి సూరన్న టివి కార్యాలయంలో చెయ్యడం చాలా గొప్ప విషయంగా అన్నారు. సమాజంలో మార్పు కొరకు పనిచేస్తున్న మిత్రులకు సూరన్నటివి




ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అన్ని విషయాలను శరవేగంగా ముందుకు తీసుకొని వెళ్లడంలో నేడు డిజిటల్ మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుంది. జనం రిపోర్టర్ దినపత్రికలో తను నిజాయితీగా నిస్వార్థంగా రిపోర్టింగ్ చెయ్యడం , వార్తలను నిజాయితీగా రాయడం , ఎవరికి భయపడకుండా అడుగులు ముందుకు వెయ్యడం, తను కలిగి ఉన్న గొప్ప లక్షణాలు. తన విధానమే తనను ముందుకు తీసుకొని వెళ్ళడమే కాకుండా , తనను ఒక



మెట్టు ముందుకు తీసుకొని వెళ్ళింది జనం రిపోర్టర్ దినపత్రిక లో సిటీ ఇంచార్జ్ గా ఉన్న తనను తెలంగాణ రాష్ట్రానికి ఇంచార్జ్ బాధ్యతలు పత్రిక యాజమాన్యం ప్రకటించిందని

గొప్ప బాధ్యతలను భుజలమీద మోస్తున్న అనిల్ యాదవ్ జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి అనిల్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు సూరన్న ,యం.డి రియాజ్ , నాగ ఫణీంద్ర, చిట్టరి రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన పోలీస్ కమీషనర్




నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నేడు నిజామాబాద్ ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లోనిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని అధికారులతో నూతన సమత్సరం వేడుకలు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సిబ్బంది అందరికి ఆంగ్ల నూతన సంవత్సర - 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో సిబ్బంది అందరూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని అందుకోసం ఒక ప్రణాళికను రూపొందిచుకొని , నేరాల నియంత్రణ కోసం ప్రతీ సిబ్బంది తమ పై అధికారులు సూచనలను తూ.చ తప్ప కుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రధానదృష్టిసారించాలని , కోర్టు కేసుల విషయంలో సత్వరంగా స్పందించాలని , పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్ట పర్చాలని , నిఘా వ్యవస్థను ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాదు, ఆర్మూర్, బోధన్ డివిజన్ సిబ్బంది , ట్రాఫిక్ సిబ్బంది, అర్ముడ్ రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది, అలైట్ బ్రాంచ్ సిబ్బంది , తదితరులు అందరూ పోలీస్ కమీషనర్ కి నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి కలవడం జరిగింది. ఈ సందర్బంగా నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి , అదనపు డీ.సీ.పీ (ఏ.ఆర్) రామచంద్ర రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి ఆసియా బేగం, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ ఎ.సి.పిలు రాజ వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వర రెడ్డి, పి శ్రీనివాస్. వై.వెంకటేశ్వర్లు, మస్తాన్ అలీ, మరియు సూపర్డెంట్లు శ్రీ శంకర్, బషీర్ అహ్మద్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, తిరుపతి, సతీష్ , ఎం టి ఓ శేఖర్ బాబు, సి.ఐలు, ఆర్.ఎస్.ఐ లు, సి.సి.ఆర్బి, మరియు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ ఎచ్ ఓలు ఎస్.ఐ లు మరియు ఐ.టీ కోర్ సిబ్బంది, పి.సి.ఆర్ సిబ్బంది, సి.పి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

## 8 రోజుల్లో 3 పార్టీలు... చివరకు పవార్ పార్టీ టిక్కెట్

**ముంబై,** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం బీజేపీకి షాకిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ ఒక్కటి కావడం.. దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా ఓ నాయకుడు ఏకంగా 3 పార్టీలు మారారు. అయితే అది కూడా కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆసక్తికర ఉదంతం వెలుగులోకి వచ్చింది. నేరచరిత్ర కలిగిన మయూర్ షిండే అనే వ్యక్తి.. కేవలం 8 రోజుల వ్యవధిలోనే 3 రాజకీయ పార్టీల జెండాలు మార్చేశారు. డిసెంబర్ 22వ తేదీ వరకు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని షిండే శివసేన పార్టీలో ఉండేవారు. అయితే థానే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో.. డిసెంబర్ 23వ తేదీన బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర చవాన్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు. సావర్కర్ నగర్ (వార్డు నంబర్ 14) నుంచి బీజేపీ తరఫున తనకు టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపాటే ఎదురైంది. బీజేపీలో మయూర్ షిండేకు నిరాశ ఎదురవడంతో.. నామినేషన్ల చివరి రోజైన డిసెంబర్ 30వ తేదీన హుటాహుటిన అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎట్టకేలకు ఎన్సీపీ తరఫున ఆయనకు అభ్యర్థిత్వం ఖరారైంది. అయితే మయూర్ షిండేపై అనేక తీవ్రమైన నేరాలు ఉండటం గమనార్హం. హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక కేసులు ఉండటంతోపాటు.. గతంలో మకోకా (ఎంసీఓసీఏ) చట్టం కింద కూడా విచారణను ఎదుర్కొన్నారు. గతంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కీలక నేత సంజయ్ రౌత్‌ను బెదిరించిన కేసులో మయూర్ షిండే అరెస్ట్ కూడా అయ్యారు. కాగా.. థానే మున్సిపల్ కార్పొరేషన్‌లోని 131 స్థానాలకు జనవరి 15వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు.

## అవినీతి జీరో లెవల్ తీసుకురండి

**- కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టమైన సందేశం**



హన్మకొండ(ప్రశ్న న్యూస్) అవినీతి సొమ్ముతో సంతోషం ఉండదు, ఉన్నదాంట్లో సంతృప్తి నేర్చుకోండని హనుమకొండ జిల్లా కలెక్టర్. స్నేహ శబరీష్ ప్రభుత్వ ఉద్యోగులకు స్పష్టమైన, కఠినమైన హెచ్చరిక చేశారు. నూతన సంవత్సర సందర్భంగా జ్వాల, లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిర్వహించిన అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ స్నేహ శబరీష్ తొలి సంతకం చేసి అవినీతికి పాల్పడనంటూ అధికారికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన సాలరీకంటే ఎక్కువగానే ఇస్తోందని, అయినా లంచాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. అవినీతితో ఎంత సంపాదించినా శాంతి, సంతోషం ఇవ్వదు అని హితవు పలికారు. సీసీ కెమెరాల అమలు, పారదర్శక పాలనతో అవినీతిని నియంత్రిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. జ్వాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, లోక్‌సేత్తా వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి 8 దశాబ్దాలు గడిచినా అవినీతి తగ్గకపోవడం బాధాకరం అన్నారు. క్యాలెండర్లలో అంకెలు మారుతున్నాయి గానీ, ప్రభుత్వ శాఖల్లో లంచాల సంస్కృతి ఇంకా మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతిపరులకు శిక్ష పడేలా పౌరులను చైతన్యం చేస్తామని, నిజాయితీ గల ఉత్తమ అధికారులను ప్రతి ఏటా సన్మానిస్తాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఎల్.బి. కాలేజ్ ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ముంద్రాటి సదానందం, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్, లోక్‌సేత్తా & జ్వాల సభ్యులు బుర్రి కృష్ణమూర్తి, పొట్లపల్లి వీరభద్ర రావు, కామిడి సతీష్ రెడ్డి, బుద్దే సురేష్, శేషిదర్ రెడ్డి, శంకుమార్, ఎన్సీసీ, ఎన్. ఎస్. ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నేతృత్వంలో హనుమకొండలో నిజాయితీకి బలమైన ముద్ర పడింది. ఇది మాటలకే పరిమితం కాకుండా, చర్యలతో అమలయ్యే అవినీతి వ్యతిరేక సంకల్పం అని ఈ కార్యక్రమం చాటి చెప్పింది.

## నూతన సంవత్సరంలో జిల్లా మరింత పురోగతి సాధించాలి

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జెడ్పి సీఈఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ రసూల్ బీ, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు నాగోరావు, నర్సయ్య, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పి.శ్రీనివాస్ రావు, భాస్కర్, బాలరాజు తదితరులు అదనపు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

### బైక్ రైడ్‌తో కొత్త ఏడాదికి గ్రాండ్ వెల్‌కమ్

# చెప్పిన మలయాళ నటి..



వైవిధ్యమైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు సాధించిన మలయాళ స్టార్ హీరోయిన్ పార్వతీ తిరువోతూ తనదైన శైలిలో కొత్త ఏడాది 2026కి స్వాగతం పలికింది. న్యూ ఇయర్ రోజున సాధారణంగా సెలబ్రిటీలు పార్టీలు, వెకేషన్లతో బిజీగా ఉంటే, పార్వతీ మాత్రం తన బైక్ పై లాంగ్ రైడ్‌కు వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచింది. పార్వతీకి అడ్వెంచర్స్ అంటే చాలా ఇష్టం. గత ఏడాది (2025) ఆరంభంలో కూడా ఆమె తన బైక్ రైడింగ్ వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ, "ఇది నా అడ్వెంచరస్ జర్నీ" అని పేర్కొన్నారు. ఇప్పుడు 2026 ప్రారంభంలో కూడా అదే జోష్‌తో లాంగ్ రైడ్‌కు వెళ్లిన ఫోటోలు మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాలో విషయానికి వస్తే.. 2024లో వచ్చిన 'ఉల్లోజుక్కు' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న పార్వతీ, ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తెలుగులో నాగచైతన్య నటించిన 'దూత' వెబ్ సిరీస్‌లో తన నటనతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యింది.

# 2026 సమ్మర్ బరిలో కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్ స్టోరీ'

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా రొమాంటిక్ ఎంటర్టైనర్ 'చెన్నై లవ్ స్టోరీ' 'బేబీ' చిత్రంతో సంచలన విజయాన్ని అందుకున్న దర్శకుడు సాయి రాజేష్ ఈ సినిమాకు కథను అందించడమే కాకుండా, నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై %ాఖచీ%తో కలిసి ఆయన ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. రవి నంబూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'మ్యాడ్', 'లవర్' చిత్రాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న శ్రీ గౌరి ప్రియ ఈ సినిమాలో కిరణ్ అబ్బవరంతో జతకడుతోంది. న్యూ ఇయర్ సందర్భంగా ఈ మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లోని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని పెంచింది.






# అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ ..

### - 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్

'ధురంధర్' ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది.సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## నవీన్ చంద్ర

# 'హనీ' గ్లింప్స్ రిలీజ్..

### రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా సైకలాజికల్ హారర్



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో OVA ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పిళ్లై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఇప్పటికే సొంతం చేసుకున్నట్లు సమాచారం. మొత్తానికి రియల్ లైఫ్ భయానక సంఘటనలు, అంధ విశ్వాసాల చీకటి కోణాన్ని తెరపై చూపించబోతున్న 'హనీ'%ొా% తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త తరహా హారర్ అనుభూతిని అందించబోతుందనే నమ్మకం మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమోషన్లలోనూ

# అనిల్ స్టైలే వేరు

### నయనతారతో న్యూ ఇయర్ సర్‌ప్రైజ్ వీడియో వైరల్



సినిమాల ప్రమోషన్స్ విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి దారి ఎప్పుడూ డిఫరెంట్. సినిమా హిట్ కావడమే కాదు, ఆ సినిమాను ప్రేక్షకుల దాకా ఎలా తీసుకెళ్లాలన్న విషయంలో కూడా అనిల్ ప్రత్యేకమైన మార్క్‌ను క్రియేట్ చేశారు. రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో ప్రమోషన్ల ట్రెండ్‌ను మార్చిన దర్శకుడిగా అనిల్ పేరు చెప్పుకోవచ్చు. ఆయన ఆలోచనలకు ప్రభావితమై పలువురు దర్శకులు, నిర్మాతలు కూడా తమ సినిమాల ప్రచారంలో కొత్త పద్ధతులను అనుసరించడం విశేషం. అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాతో బిజీగా ఉన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల నడుమ తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది.దఇక ప్రమోషన్స్ విషయంలో అనిల్ మరోసారి తన క్రియేటివిటీని చూపిస్తున్నారు. సాధారణంగా సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉండే నయనతారతోనే సినిమా ప్రారంభంలో ఓ స్పెషల్ వీడియో చేయించి అందరినీ ఆశ్చర్యపరిచిన అనిల్, ఇప్పుడు మూవీ ప్రమోషన్స్‌లో కూడా ఆమెను రంగంలోకి దింపారు. న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన తాజా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో నయనతారే స్వయంగా అనిల్ రావిపూడిని "ఇప్పటివరకు ఒక ప్రమోషనల్ వీడియో చేశావు%ొా% ఇప్పుడు సినిమా పూర్తయింది కదా, ఇంకేమైనా ప్రమోషన్స్ లేవా?" అంటూ అడగడం ప్రేక్షకులకు నవ్వులు పూయిస్తోంది. ఆ మాట విన్న అనిల్ కళ్లు తిరిగి పడిపోయినట్టు యాక్ట్ చేస్తూ, "మీరు అంతట మీరు ప్రమోషన్ చేస్తానని అడగడమే పెద్ద ప్రమోషన్" అంటూ చమత్కారంగా స్పందిస్తాడు. ఇక నయనతారతో సినిమా జనవరి 12న రిలీజ్ అని చెప్పిస్తే చాలని చెప్పడంతో, ఆమె కూడా అదే స్టైల్‌లో అనౌన్స్ చేయడం వీడియోలో హైలైట్‌గా నిలిచింది. "హలో మాస్టారూ%ొా% కెమెరా కొంచెం రైట్ టర్నింగ్ ఇవ్వండి" అంటూ నయనతార చెప్పడం, పక్కన అనిల్ రావడం, ఇద్దరూ కలిసి "ఈ సంక్రాంతికి రఫ్ఫాడిద్దాం" అనడం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఈ వీడియోకు సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ వస్తుండగా, ఇకపై సినిమా నుంచి రోజుకో అప్డేట్ ఉంటుందని మేకర్స్ కూడా అధికారికంగా ప్రకటించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి సినిమాతో పాటు ప్రమోషన్లలోనూ అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపిస్తూ, 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు.

# ఓటీటీలోకి వచ్చిన లవ్ థ్రిల్లర్ 'మోగ్లీ 2025'.. కొత్త ఏడాది వచ్చిన తొలి సినిమా



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రోషన్ కనకాల కథానాయకుడిగా, సాక్షి హీరోయిన్‌గా, పబ్లిక్ స్టార్ బండి సరోజ్ కుమార్ యాంటీ హీరో పాత్రలో నటించిన లేటెస్ట్ లవ్ థ్రిల్లర్ చిత్రం 'మోగ్లీ 2025' ఇప్పుడు ఓటిటిలోకి వచ్చేసింది. దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ సినిమా డీసెంట్ హైప్ మధ్య థియేటర్లలో విడుదలై, మంచి వసూళ్లు సాధించి తన థియేట్రికల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. థియేటర్లలో రన్ ముగిసిన తర్వాత ఈ చిత్ర డిజిటల్ హక్కులను ప్రముఖ తెలుగు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా, 2026లో తెలుగు నుంచి మొదటి స్ట్రీమింగ్ సినిమాగా 'మోగ్లీ 2025' ఈటీవీ విన్‌లో అందుబాటులోకి రావడం విశేషం. ప్రేమ, థ్రిల్లర్ అంశాలను మిళితం చేస్తూ తెరకెక్కిన ఈ సినిమాలో వైవా హర్షతో పాటు ఇతర కీలక నటులు కూడా ముఖ్య పాత్రల్లో నటించారు. కాల భైరవ సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. భారీ స్థాయిలో కాకపోయినా, కంటెంట్ పరంగా ఆకట్టుకునే ప్రయత్నం చేసిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మించారు. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు, అలాగే లవ్ థ్రిల్లర్ జానర్ ఇష్టపడేవారు ఇప్పుడు 'మోగ్లీ 2025'ను ఈటీవీ విన్‌లో వీక్షించవచ్చు. కొత్త ఏడాది ప్రారంభంలోనే ఓ ఇంట్రెస్టింగ్ తెలుగు సినిమా ఓటిటిలోకి రావడంతో మూవీ లవర్స్‌లో మంచి ఆసక్తి నెలకొంది. మూవీలో రోషన్ సరసన సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా నటించారు. అతిథి పాత్రల్లో సుహాస్, రియా సుమన్ నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, క ృతి ప్రసాద్ నిర్మించగా%ొా% కాల భైరవ మ్యూజిక్ అందించారు. ఫారెస్ట్ నేపథ్యంలో సాగే లవ్ స్టోరీ కాగా, మురళీ క ృష? అలియాస్ మోగ్లీ (రోషన్ కనకాల) ఓ అనాథ. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన అతను ఊరి పక్కనే ఉన్న అడవినే తన అమ్మగా భావిస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఎస్సై కావాలనేది తన కోరిక. అందుకోసం కష్టపడుతూనే సినిమా షూటింగ్స్ కోసం వచ్చే వారికి సాయం చేస్తూ ఉపాధి పొందుతుంటాడు. అలా ఓ సినిమాకు డూప్‌గా నటించాల్సి వస్తుంది. ఆ మూవీ టీంలో డ్యాన్సర్ జాస్మిన్ (సాక్షి మడోల్కర్)ను చూసి తొలి చూపులోనే ప్రేమిస్తాడు. అయితే క్రిస్టోఫర్ నుంచి జాస్మిన్‌ను మోగ్లీ ఎలా కాపాడాడు? తన ప్రేమను గెలవడానికి మోగ్లీ ఏం చేశాడు? అతని ఎస్సై కల నెరవేరిందా? మోగ్లీ, జాస్మిన్ ఒక్కటయ్యారా? అనేది సినిమా చూస్తే తెలుస్తుంది.

## బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉష



మంథని( ప్రశ్న న్యూస్) మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సీ గా ప్రిన్సిపాల్ ఉష గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సయ్యద్ సలీం బుధవారం పదవి విరమణ పొందడంతో బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కు ఇన్చార్జి బాధితులు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉషా మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపల్ ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే సత్యం నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ లోకి సర్పంచ్ కవిత మల్లేశం

**- కారు దిగి హస్తం చెంతకు చేరిన మల్లాపూర్ గ్రామ సర్పంచ్**



గంగాధర (ప్రశ్న న్యూస్)చొప్పదండి నియోజకవర్గం,గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కొలెపాక కవిత–మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరీంనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కవిత–మల్లేశంకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరినట్లు సర్పంచ్ కవిత–మల్లేశం తెలిపారు.

## మల్లాపూర్ (నడింపల్లి)లో మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



గంగాధర (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా,గంగాధర మండలం,మల్లాపూర్ (నడింపల్లి) గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలోప్రెసిడెంట్‌గా కోల నర్సయ్య,వైస్ ప్రెసిడెంట్‌గా కోల మహిపాల్,క్యాషియర్‌గా కోల అజయ్,సెక్రటరీగా పడితపల్లి మల్లారెడ్డి,జాయింట్ సెక్రటరీగా కోల హరీష్‌ను నియమించారు.గ్రామంలో మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సామాజిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఐక్యాభిప్రాయంతో పూర్తికావడం విశేషం.

## ఎమ్మెల్యే సత్యం కు విలాసాగర్ సర్పంచ్ కనుకయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలూ సన్మానం





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య గురువారం నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు విలాసాగర్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి మిఠాయిలు పంచుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, సమృద్ధి కలగాలని సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆకాంక్షించారు.

## ఆడబిడ్డ భవిష్యత్తుకు బాటలూ "భరోసా" పథకానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ కత్తెరపాక మంజుల

**- సుకన్య సమృద్ధి యోజనతో ఆడబిడ్డకు ఆర్థిక భద్రత**

**- పుట్టబోయే ప్రతి ఆడబిడ్డకు రూ.5వేలతో ఎస్.ఎస్.వై.ఖాతా**

**- కొదురుపాక గ్రామ సర్పంచ్ : డాక్టర్ కత్తెరపాక.మంజులా సుధాకర్**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో జన్మించే ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఆడబిడ్డకు కొదురుపాక గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల – సుధాకర్ "భరోసా" పేరుతో పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో పుట్టే ప్రతి ఆడబిడ్డ పేరున కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మకమైన "సుకన్య సమృద్ధి యోజన" ఖాతా తెరిచి, తొలి విడతగా రూ.5,000 జమ చేయనున్నట్లు వివరించారు.

ఈ పథకాన్ని గురువారం ర్యాకం గౌతమి–తిరుమలేష్ దంపతుల కుమార్తె పేరున ప్రారంభించడం జరిగిందని, తల్లిదండ్రులు తమ సామర్థ్యాన్ని బట్టి ఈ ఖాతాలో డబ్బులు జమ చేస్తే, భవిష్యత్తులో ఉన్నత చదువులు లేదా వివాహ సమయంలో ఈ నిధి ఆడబిడ్డకు బలమైన ఆర్థిక ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్నళదాస్ భాస్కర్, బాలగోని శ్రీనివాస్,సమత, నాగుల లావణ్య, రవివర్మ, గ్రామాభివృద్ధి నాయకులు బండి శ్రీను,నాగుల నాగరాజు, వంశీ, అంజయ్య, దేవయ్య, మురళి,సత్యనారాయణ రావు, రవి, కమల్ తదితరులు, యువకులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో కుటుంబ సంప్రదాయం కొనసాగింపు

**- ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీకి సౌండ్ బాక్స్ అందజేత**



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్‌కు గురువారం సొసైటీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది రేగుల రాజకుమార్ తన తండ్రి దివంగత రేగుల పోశయ్య జ్ఞాపకార్థంగా సౌండ్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోశయ్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర బీసీ చైతన్య గళం రాష్ట్ర అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ శుభాకాంక్షలు



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బీసీ చైతన్య గళం రాష్ట్ర అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాలకు ప్రజలు మరింత సహకరించాలని కోరారు. కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో సుఖశాంతులు, అభ్యుదయం నింపాలని ఆకాంక్షించారు. ప్రత్యేకంగా బీసీ వర్గాల అభివృద్ధి, వారి హక్కుల సాధన, యువత సాధికారత కోసం కొత్త సంవత్సరం మరింత కీలకంగా మారుతుందని నమ్మక వ్యక్తం చేశారు. ప్రజలందరి మద్దతుతో సమాజ నిర్మాణంలో బీసీ యువగళం తమ పాటుపడుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో తెలంగాణం మరింత అభివృద్ధి పథంలో ముందంజ వేయాలని, శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సుసంపన్నత కలగాలని నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## నీలోజిపల్లి సర్పంచ్ భాస్కర్ చొరవతో స్మశాన వాటికలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

**- సత్వర స్పందనకు గ్రామస్తుల హర్షరా సర్పంచికి కృతజ్ఞతలు**

**- సెస్ యాజమాన్యానికి నీలోజిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక ధన్యవాదాలు**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) న్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో స్మశాన వాటికలో కొంతకాలంగా విద్యుత్ సరఫరా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా హరితహారం పథకం కింద నాటిన మొక్కలకు నీరు అందించేందుకు విద్యుత్ అవసరం ఉండగా, సరఫరా నిలిచిపోవడంతో సంరక్షణ కష్టసాధ్యంగా మారింది. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక చొరవతో గ్రామ పంచాయతీ ద్వారా సెస్ యాజమాన్య దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సెస్ అధికారులు ఇచ్చిన హామీ మేరకు గురువారం కొత్త విద్యుత్ తీగలను అమర్చి స్మశాన వాటికలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ గ్రామ ప్రజల తరపున సెస్ ఎండీ భిక్షపతి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, సెస్ ఏఈ ప్రశాంత్‌లేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను సత్వరమే పరిష్కరించిన సర్పంచ్ భాస్కర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ,"గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం. స్మశాన వాటికలో విద్యుత్ సమస్య పరిష్కరించినట్లే, ఎస్సీ కాలనీలో ఇటీవల చోరీకి గురైన విద్యుత్ వైర్ల సమస్యను కూడా సెస్ అధికారుల సహకారంతో త్వరలోనే పరిష్కరించి, కొత్త తీగలను బిగిస్తాం" అని తెలిపారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్థులకు మహా అన్నదానం

**- స్వీట్లు, వాటర్ బాటిళ్లు అందజేతా నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**- దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదాన సేవలను కొనసాగిస్తాం**

**- ట్రస్ట్ నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1715 రోజులుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద 200 మంది పేదలు,భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి, స్వీట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, "దాతల సహకారంతో నిరంతరంగా అన్నదాన సేవలు కొనసాగించడం మా ట్రస్టు ప్రధాన లక్ష్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, జ్ఞాపకార్థ కార్యక్రమాల సందర్భంగా ఒక్కపూటైనా పేదలకు భోజనం అందించడం ఎంతో పుణ్యకార్యం. ఈ సేవల్లో మరింత మంది దాతలు భాగస్వాములు కావాలి" అని కోరారు. అలాగే ట్రస్టు సభ్యులు, దాతలు, శ్రేయోభిలాషులు, పాత్రికేయ మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం అన్నదాతలుగా పలువురు దాతలు సహకరించగా, కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, లాయక్ పాషా,వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
అన్నదాన సేవలకు సహకరించదలచిన వారు ట్రస్ట్ సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.

## మందులు లేకుండానే చికిత్స ఆక్యుప్రెషర్ సుజోక్ హెల్త్ క్యాంపు ప్రారంభం

**- బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం**

**- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో గురువారం అక్యుప్రెషర్, సుజోక్,అయస్కాంత,వైబ్రేషన్ థెరపీ ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభమైంది. శిబిరాన్ని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొలాస



నరేందర్ మాట్లాడుతూజనవరి 1 నుంచి 6 వరకు నిర్వహించే ఈ శిబిరంలో మోకాలి నొప్పులు, మధుమేహం, రక్తపోటు, వెన్ను–కీళ్ల నొప్పులు, గ్యాస్, మలబద్ధకం, సయాటికా, తలనొప్పి,చెవి–ముక్కు–గొంతు సమస్యలు తదితర వ్యాధులకు మందులు లేకుండా చికిత్స అందిస్తారని, ఉదయం 8 నుంచి 2 వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 వరకు సేవలు ఉంటాయని, చికిత్స పూర్తిగా ఉచితం అని అన్నారు. ఒక్కసారి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 మాత్రమే,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లంచాలు తీసుకున్నారా.?

# అక్రమ షెడ్‌పై చర్యలు మరిచారా.?

- డిప్యూటీ మేయర్ డివిజన్‌లో భారీ అక్రమ షెడ్ నిర్మాణం
- స్థానికుల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేసిన అధికారులు
- నోటీసులు కూడా ఇవ్వలేదంటే ఎంత భారీ స్థాయిలో సెటిల్మెంట్ చేశారో.?




**తార్నాక (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి రోజురోజుకు తీవ్రమవుతోంది. ఒకపక్క జిహెచ్ఎంసి విస్తరణ తో పాటు అవినీతి అక్రమాలను కట్టడి చేయాలని ఐఏఎస్ అధికారులను జోనల్ కమిషనర్లుగా రేవంత్ సర్కార్ నియమిస్తున్న ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవినీతి అక్రమాలను చేయడంలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. మున్సిపల్ చట్టాలు కేవలం కాగితాలకె పరిమితమవుతున్నాయి. డబ్బు లంచాల రూపంలో మున్సిపల్ చట్టాలను చెత్తబుట్ట దాఖలు చేస్తున్నాయి, ఇందుకు కారణం అధికారుల, సిబ్బంది అవినీతి. సాక్షాత్ జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తార్నాక డివిజన్లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సాక్షాత్ వాళ్ళ కార్యాలయం వద్ద మండే మార్కెట్ వెనకాల రెండు అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని ఏకంగా నాలుగు అంతస్తులు నిర్మించడంతోపాటు కమర్షియల్ కోసం అద్దెకి ఇవ్వబడును అని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు అక్రమ నిర్మాణదారుడు అంటే అధికారులు నిద్రపోతున్నారా.? లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ నిర్మాణాల నుండి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం భారీగా గండిపడుతోంది. అవినీతి అక్రమాలను కట్టడి చేసి ప్రభుత్వ ఆదాయానికి ప్రాధాన్యత ఇచ్చి ఆదాయాన్ని పెంచవలసిన కార్పొరేటర్లు నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. లాలాపేట నుండి శాంతినగర్ వెళ్లే దారిలో బికె టింబర్ డిపో లో భారీ షెడ్ నిర్మాణం జరుగుతున్న విషయం స్థానికులు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల దఅష్టికి తీసుకువచ్చిన చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లు చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేసే వాళ్లపై కఠినంగా వ్యవహరించవలసిన మున్సిపల్ అధికారులు డబ్బులకు ఆశపడి ప్రభుత్వాన్ని నియమ నిబంధనలను గాలికి వదిలేసి భారీగా అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఇంత భారీ షెడ్ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదు అంటే ఎంత భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చని అధికారుల కనుసైగల్లోనే ఈ భారీ షెడ్ నిర్మాణం జరిగిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా జిహెచ్ఎంసి నియమ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి, ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు స్పందించి అవినీతి, అక్రమాలను కట్టడి చేస్తారో లేకుంటే అక్రమాలలో వాటాలు తీసుకొని వదిలేస్తారో వేచి చూడాలి.

# ఈసీతో జనసేన

# ప్రతినిధుల భేటీ..

## ఎన్నికల సంస్కరణలపై కీలక సూచనలు

- ఎన్నికల సంస్కరణలపై ఈసీతో జనసేన ప్రతినిధుల భేటీ
- ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో చర్చలు
- పార్టీల నుంచి సూచనలు స్వీకరిస్తున్న ఎన్నికల సంఘం
- గతంలో పలు సూచనలు చేసిన టీడీపీ
- ఓటర్ల జాబితా తనిఖీకి ఏఐ వాడాలని టీడీపీ ప్రతిపాదన





**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాజకీయ పార్టీలతో జరుపుతున్న సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా, గురువారం జనసేన పార్టీ ప్రతినిధుల బఅందం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఈ సమావేశంలో పాల్గన్నారు. జనసేన తరఫున పార్టీ ప్రతినిధులు ఇ. ప్రతాప్ కుమార్, ఆర్.ఎం.వి. సుమంత్ హాజరై, ఎన్నికల సంస్కరణలపై తమ పార్టీ తరఫున పలు సూచనలు అందజేశారు. అయితే, ఈసీకి సమర్పించిన ప్రతిపాదనల వివరాలను జనసేన పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతఅత్వంలోని జనసేన, రాష్ట్రంలో టీడీపీ నేతఅత్వంలోని అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనల పరిధిలోనే ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు, దేశంలోని గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీల నుంచి ఈసీ సూచనలు స్వీకరిస్తోంది. 2025 మార్చిలోనే ఈ ప్రక్రియను ప్రారంభించిన ఎన్నికల సంఘం, అన్ని పార్టీల అధ్యక్షులు, సీనియర్ నేతలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులతో పార్టీలు మరింత చురుకుగా పనిచేయాలని కూడా ఈసీ కోరుతోంది.ఇదే క్రమంలో, గత ఏడాది జులైలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతినిధుల బఅందం కూడా ఈసీని కలిసి తమ సూచనలను సమర్పించింది. ఓటర్ల జాబితాలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పర్యవేక్షణలో ఏటా థర్డ్-పార్టీ ఆడిట్ నిర్వహించాలని టీడీపీ ఆనాడు ప్రతిపాదించింది. జాబితాలోని అవకతవకలను గుర్తించేందుకు ఇది దోహదపడుతుందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ముందుగానే ప్రారంభించాలని కోరింది.అంతేకాకుండా, ఓటరు పేరును జాబితా నుంచి తొలగించాల్సి వస్తే, సరైన కారణాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేయాలని, సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునే అవకాశం కల్పించాలని టీడీపీ స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా నిర్వహణలో నకిలీలు, వలస వెళ్లిన వారు, మరణించిన వారి వివరాలను రియల్ టైంలో గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత టూల్స్‌ను వినియోగించాలని కూడా సూచించింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న టీడీపీ తరఫున, పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణ దేవరాయలు ఈ సూచనల లేఖను సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అందజేశారు. తాజాగా టీడీపీ మిత్రపక్షమైన జనసేన కూడా తమ వంతు ప్రతిపాదనలు అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో

# రోడ్లపైనే పార్కింగ్

- పట్టించుకోని కొల్లూరు ట్రాఫిక్ పోలీసులు
- ఫుడ్ కోర్టులాహోటళ్ల ప్రభావంతో పెరుగుతున్న రద్దీ - నిత్యం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేర్లింగంపల్లి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల హుడా లేఅవుట్ మెడిప్లస్ 100 ఫీట్ రోడ్ ఇటీవల వాణిజ్య కేంద్రంగా మారిపోయింది. వరుసగా ఫుడ్ కోర్టులు, హోటళ్లు, బార్లు ప్రారంభమవుతుండగా, వీటిలో చాలా వరకు పార్కింగ్ సదుపాయాలు లేకుండా నిర్వహణ జరుగుతోంది. ఈ కారణంగా వచ్చిన కస్టమర్లు వాహనాలను రోడ్డుపైనే నిలిపేయటం వల్ల ట్రాఫిక్‌కు నిత్యం తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు, వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా సాయంత్రం నుంచి రాత్రివేళ వరకు రోడ్డంతా వాహనాలతో నిండిపోవడంతో కాలనీలోకి వెళ్లే వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి కి రెండు వైపులా వానలు నిలపడంతో అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలు వెళ్లడానికే స్థలం లేకుండా పోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహన రద్దీతో పాటు శబ్ధం, కాలుష్య సమస్యలు కూడా పెరిగి కాలనీ జీవన వాతావరణం పై తీవ్ర ప్రభావితమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. పార్కింగ్ ఏర్పాటు చేయకుండా వ్యాపారం సాగించడం పూర్తిగా చట్టవిరుద్ధమని కాలనీ వాసులు పేర్కొంటూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కొల్లూరు ట్రాఫిక్ పోలీసులు, శేర్లింగంపల్లి జిహెచ్ఎంసి అధికారులను కోరుతున్నారు. అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాణిజ్య సంస్థకు తప్పనిసరిగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు."సమస్య మరింత అధికమయ్యే ముందే అధికారులు రంగంలోకి దిగి శాశ్వత పరిష్కారం తీసుకురావాలి" అని నల్లగండ్ల హుడా వాసులు స్పష్టం చేస్తున్నారు.

# కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ శ్రీధర్ సహకారమా.?


- యూనియన్ నాయకున్ని అంటూ ఫీల్డ్ ను గాలికి వదిలేసారంటూ చైన్ మెన్ శ్రీధర్ పై ఆరోపణలు
- చర్లపల్లి డివిజన్లో అక్రమ నిర్మాణాలు ఎక్కువ పర్యవేక్షణ తక్కువ
- అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం
- సెక్షన్ ఆఫీసర్, ఏసిపి కనుసైగల్లో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు















**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు ఏకమై అక్రమ నిర్మాణాల వద్ద ఏసీపీ కృష్ణమోహన్ సహకారంతో భారీగా దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చర్లపల్లి డివిజన్ లో అక్రమ నిర్మాణాలలో పర్యవేక్షణ చేయకుండా కాలక్షేపం చేస్తున్న చైన్ మెన్ శ్రీధర్ వ్యవహారమును ఏసీపి కృష్ణమోహన్, గత డిప్యూటీ కమిషనర్ జగన్ చోద్యం చూడడం వెనక వాటాల వ్యవహారమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్లో చైన్ మెన్ శ్రీధర్ ను కేటాయించినప్పటి నుండి అక్రమ నిర్మాణాలు బాగా పెరిగాయని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం చెప్పకపోగా పేపర్ లలో కథనాలు వస్తే చైన్ మెన్ శ్రీధర్ రిపోర్టర్లను సైతం బెదిరించడం జరుగుతుందని, మీ మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తా అంటూ భయాందోళనకు గురి చేస్తున్నారని, అధికారుల దఅష్టికి వెళితే అతను యూనియన్ లో నాయకుడని యూనియన్ నాయకులతో ఫోన్లు చేయించి అధికారులకు ఇబ్బందిలకు గురిచేస్తాడన్న భయాందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి అతనికి ఒక చేయి లేకపోవడంతో ఫీల్డ్ పర్యవేక్షణ కోసం ఒక అసిస్టెంట్ ను పెట్టుకున్నారని, నేను యూనియన్ నాయకుని అని చెప్పుకుంటూ పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారని స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. అసలు ఫీల్డ్ వర్క్ కు ఎలా అర్హుడు అయ్యాడు అధికారులకే తెలియాలని కార్యాలయంలో విధులు నిర్వహించవలసిన వ్యక్తిని ఫీల్డ్ వర్క్ లో వేయడం ఏమిటని అధికారులకు కనీస అవగాహన కూడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారా.? అంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఈ రోజుల్లో రెండు చేతులు ఉన్నవాళ్లే ట్రాఫిక్ భయంతో సరిగ్గా డ్రైవింగ్ చేయలేక ఫీల్డ్ వర్క్ కు స్వప్తి పలికి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్నారని కానీ చైన్ మెన్ డ్యూటీ అంటేనే అక్రమ సంపాదన భారీగా ఉంటుందని డ్రైవర్లు, కార్యాలయాలలో చిన్నచిన్న పనులు చేసుకునేవారు యూనియన్ నాయకుల సహకారంతో చైన్ మెన్ ల అవతారం ఎత్తుతున్నారు. అందులో డిప్యూటీ కమిషనర్లకు, ఏసీపీ లకు వాటాలు ఇచ్చుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి. విధులలో పనిచేయడం లేదని, ఇతను ఒక్క చేయి పెట్టుకొని వాహనాలు ఎలా నడుపుతారు ఎలా పర్యవేక్షణ చేస్తారని స్థానికులు తెలిపారు. న్యాక్ ఇంజనీర్లు ఉండగా చైన్ మెన్ లకు ఎలాంటి పనులు లేక ఎప్పుడు ఫోన్లలో కాలక్షేపం చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా అవినీతికి పాల్పడడం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం, విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం తప్ప వీళ్లకు ఎలాంటి పనిలేదని అసలు చైన్ మెన్ లను పూర్తిగా రద్దు చేయాలని కొంతమంది జిహెచ్ఎంసి అధికారులు ఉన్నత అధికారుల దఅష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. చర్లపల్లి డివిజన్లో శ్రీధర్ పర్యవేక్షణ లేకపోవడంతో నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప కూల్చివేత్తలు, సీజింగ్ లాంటి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపించారు. శ్రీధర్ యూనియన్ నాయకులమంటు పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసి యూనియన్ కార్యకలాపాలలో ఎక్కువ పాల్గంటూ చైన్ మెన్ పర్యవేక్షణ చేయవలసిన పనిని నిర్లక్ష్యం చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్ల చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు చూస్తేనే అర్థమవుతుంది చైన్ మెన్ శ్రీధర్ ఏ మేరకు సహకరిస్తున్నారో అని ఎలాంటి పెయింట్ వేయకుండా అక్రమ నిర్మాణాలలో త్వరగా కమర్షియల్ కార్యకలాపాలు చేస్తున్నారని ఈ భవనాలను చూస్తేనే అర్థమవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ లో ఉండే ఉన్నతాధికారులు ఒక చెయ్యిలేని చైన్ మెన్ శ్రీధర్ ఫీల్డ్ పై పర్యవేక్షణ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని ఇతని ఆఫీస్ కు బదిలీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588